# అధ్యాయము 3

# విభజనల గూర్చిన తీవ్రత

లోకము చేత నిర్వచింపబడిన జ్ఞానములో తప్పుగా ఉంచబడిన నమ్మకమునకు కొరింథులోని క్రైస్తవులలో ఏర్పడిన విభజనలు సాక్ష్యంగా నిలిచాయి. కొరింథులో ప్రబలియుండిన వెఱ్ఱితనము వంటి జ్ఞానము, దేవుని జ్ఞానమునకు తారతమ్యంగా నిలిచింది, కాని తత్ఫలితంగా సంఘంలో తలెత్తిన అల్లరి లౌకిక జ్ఞానము వలన కలిగిన మైమరుపు కంటె తీవ్రంగా చోటుచేసుకొనిన సమస్యలను సూచించినది. వారిని పురికొల్పుచుండిన కలహకారియైన స్ఫూర్తి శరీరానుసారమైన మనస్సు వలనను, లౌకిక విలువల వలనను కలిగినది. క్రీస్తు ఆత్మ వారి హృదయములను ఏలనిచ్చుటకు ఈ క్రైస్తవులలో కొందరు విఫలులయ్యారు. క్షుద్రమైన అసూయకు ఆశ్రయమియ్యడం, పరువు కోసం పోటీపడటం, ఇష్టాయిష్టులైన ఉపదేశకుల ఆధారంగా పక్షములను ఏర్పరచుకొనడం జరిగినది.

క్రైస్తవ జీవితమును పసితనమును పోలిన ఈ చేరువతో చేపట్టబడిన దృష్టికోణం సావధానమును మరియు బలాబలాలను సువార్త యొక్క ధ్రువీకరణములు మరియు స్వాధికార అపేక్షల నుండి దారిమళ్లించింది. వారు తమ తమ పక్షముల పట్ల ప్రదర్శించుచుండిన రాచభక్తివలన క్రీస్తు సిలువలో విదితమైన దేవుని కృపను గూర్చి తలపోయడానికి లేశమైనా తావియ్యబడలేదు. దానికి బదులుగా, అది నైతిక నిర్మలత్వమును అభ్యసించు విషయంలో రాజీపడి సహోదర ప్రేమ నిర్లక్ష్యము చేయబడుటకు కారణమయ్యింది.

## విభజన: శరీర ఫలము (3:1-9)

**1సహోదరులారా, ఆత్మసంబంధులైన మనుష్యులతో మాటలాడినట్లు నేను మీతో మాటలాడలేకపోతిని. శరీర సంబంధులై మనుష్యులే అనియు, క్రీస్తునందు పసిబిడ్డలే అనియు, మీతో మాటలాడవలసివచ్చెను. 2అప్పటిలో మీకు బలము చాలకపోయినందున పాలతోనే మిమ్మును పెంచితిని గాని అన్నముతో మిమ్మును పెంచలెదు. మీరింకను శరీర సంబంధులై యుండుట వలన ఇప్పుడును మీరు బలహీనులై యున్నారుకారా? 3మీలో అసూయయు కలహమును ఉండగా మీరు శరీర సంబంధులై మనుష్య రీతిగా నడుచుకొనువారు కారా? 4ఒకడు, "నేను పౌలువాడను," మరియొకడు, "నేను అపొల్లోవాడను" అని చెప్పునప్పుడు మీరు ప్రకృతి సంబంధులైన మనుష్యులు కారా? 5అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా. ఒక్కొక్కరికి**

**ప్రభువనుగ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి. [6]నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను; వృద్ధి కలుగజేయువాడు దేవుడే. [7]కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గాని, నాటువానిలోనైనను నీళ్లుపోయువానిలోనైనను ఏమియు లేదు. [8]నాటువాడును నీళ్లుపోయువాడును ఒక్కటే. ప్రతివాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును. [9]మేము దేవుని జతపనివారమై యున్నాము; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు.**

**వచనము 1.** కొరింథీయులు ఆత్మసంబంధమైన వరములకు (12:7-10) గొప్ప విలువనియ్యడము ద్వారా వింతైన దృశ్యమును ప్రదర్శించారు కాని వారు ఆత్మసంబంధమైన సందేశానికి తక్కువ విలువనిచ్చారు. గనుక **పౌలు వారు ఆత్మసంబంధులైన మనుష్యులై యున్నట్టుగా వారితో మాటలాడలేకపోయాడు**. గనుక అపొస్తలుడు **శరీర సంబంధులైన మనుష్యులతో, క్రీస్తునందు యింకా పసిబిడ్డలుగానే** ఉండిన వారితో మాటలాడుచున్నట్టు సర్దుబాటు చేసుకొనవలసి వచ్చింది. వింతైన విషయమేమిటంటే, ఇన్ని విభజనలున్నా, వారు ప్రయాసములను ఎదుర్కొంటున్నా, పిల్లతనపు విధానములను అనుసరిస్తున్నా, పౌలు తానే వారితో మాటలాడుచుండిన వీరంతా, "క్రీస్తు నందున్నవారై" యుండిరి." అపొస్తలుడు వారిని క్రీస్తు విడిచిపెట్టిన దాని కంటె ఎక్కువగా విడిచిపెట్టలేదు. వెవ్వేరు పక్షములుండినప్పటికిని - నటనలలో మునిగిపోయి మైమరుపుగలవారైనప్పటికిని, లౌకిక జ్ఞానములో కూరుకపోయి యుండినప్పటికిని - కొరింథీయులు, ఒక విధంగా చెప్పుకొంటే, "ఆత్మసంబంధులైన మనుష్యులుగానే" నిలిచియుండిరి. వారికి ఆదేశములనియ్యడంలోను అధికారముతో కూడిన శక్తిననుగ్రహించ డంలోను, పరిశుద్ధాత్మ తన పనిని తాను కొసాగించాడు; కాని వారు పరిశుద్ధాత్మను పొందిన తరువాత కూడ శరీరానుసారమైన జీవితమునే పున:ప్రదర్శించుచుండిరి. పౌలు వారిని, **"ఆత్మసంబంధమైన మనుష్యులు" అని సంబోధించలేనంతగా శరీర సంబంధమైన విలువలు వారి మనస్సులను చెరపట్టేశాయి.**

వారు మాటలాడే విలక్షణమైన భాషనుబట్టి లేదా పరిశుద్ధాత్మ చేత పొడువబడుచున్నట్లు అంతరంగములో కలుగు అనుభూతినిబట్టి అతడు "ఆత్మ సంబంధమైన మనుష్యులను" గుర్తిస్తున్నాడనే అభిప్రాయాన్ని అపొస్తలుడు ఏర్పడనియ్యలేదు. కొరింథీ క్రైస్తవులను ఆత్మ సంబంధమైన మనుష్యలనుగా పరిగణిస్తూ పౌలు వారితో మాటలాడవలసి యున్నట్లయితే, వారు పరిపక్వత చెందాల్సి వుంటుంది. కుతర్కవాదులు నిర్వచించిన జ్ఞానముచేత తక్కువగా మరులుగొలుపబడినవారై యుండుట, పరిపక్వతకు అదొక గురుతై యుండింది. వారు ఏ పరిమాణములో సిలువనే హత్తుకొనియుంటూ క్రీస్తును తమ ప్రభువుగా సేవించుచుండిరో, అదే పరిమాణంలో వారు పసిబిడ్డలవంటి తమ ప్రవర్తనను పక్కనబెట్టేయగలరు. ఆ యా పక్షములను వహిస్తూ వారు ఇచ్చిన ప్రగాఢావేశంతో కూడిన మద్దత్తు, పౌలు తన పాఠకులలో చూడవలెనని ఆశించుచుండిన పరిపక్వత నుండి చాలా దూరంగా తొలగింపబడింది.

**వచనము 2.** స్త్రీ సంబంధి సుకుమారమైన అర్థాలంకార భాషను తనకే

అన్వయించుకొనడం, పౌలుకు అది సౌకర్యవంతంగా ఉండింది. థెస్సలనీకయులకు, అతడు స్తన్యమిచ్చు తల్లివంటివాడై యుండెను (1 థెస్స. 2:7); కొరింథీయులకు, విశ్వాసులు **త్రా**గునట్లు వారికి **పాలు** ఇచ్చుచుండిన ఒక తల్లివంటివాడై యుండెను. పౌలు కొరింథు పట్టణంలో చేయుచుండిన పద్దెనిమిది మాసముల బస ముగింపై, ఇప్పటి వరకు మూడు సంవత్సరములు గతించిపోయి ఉంటాయి (అపొ. 18:11). అతడు అక్కడ ఉండినప్పుడు, క్రైస్తవ సిద్ధాంతములకు సంబంధించిన పునాదులు వేశాడు. కొరింథీయులకు విశ్వాసమును పరిచయం చేశాడు: “క్రీస్తును, సిలువవేయబడిన క్రీస్తును” (1 కొరింథీ. 2:2), “మృతమైన క్రియలకు సంబంధించిన మారుమనస్సును,” మరియు “నిత్య తీర్పును” (హెబ్రీ. 6:1, 2 చూడుము) పరిచయం చేశాడు. ఆత్మసంబంధమైన వారి ప్రయాణం ఆరంభమైనప్పుడు, వారు విశ్వాసంలో యౌవనులై యుండిరి, క్రీస్తు నందు పసిబిడ్డలై యుండిరి. అతడు వారి ప్రాథమిక మూలాంశములను, సువార్త సంబంధమైన పాలను, ఉపదేశించాడు. వారి ఎదుగుదలకు గొప్ప అవకాశాలుండినవి. నిజముగానే, వారు క్రీస్తునందు ఎంతో ఎక్కువగా ఎదుగవలసి యుండింది, కాని సంఘము యొక్క సమైక్యతను బలహీనపర్చుచుండిన విషయాల చేత పెడదారి పట్టింపబడునట్లు వారు తమ్మునుతామే అప్పగించుకొన్నారు.

సువార్తను గూర్చిన ప్రాథమిక సత్యముల యొక్క అంతర్భావాలను వారు తలపోయడం మంచిదని పౌలు కొరింథీయులకు సలహా ఇచ్చాడు. క్రీస్తు విషయమైన సిద్ధాంతము, మానవ సంబంధమైన హేతువాదమును దాని పొలిమేరల వరకు సాగదీయునట్టి ప్రశ్నలు లేవదీయుచున్నది. విశ్వాసులు స్వీయపరిశీలనలు చేసుకొంటూ, మారుమనస్సు నొందవలెనని నైతిక ధ్వనింపులు వారికి పిలుపునిచ్చుచున్నవి. వారు విశ్వాస సంబంధమైన **బలమైన ఆహారమును** జీర్ణించుకొనవలసి యున్నదని కొరింథీ క్రైస్తవులు తమ్మును తాము సవాలు చేసుకొనలేదు. వారి శరీరానుసారమైన మార్గములు, వారు క్రీస్తునందు ఎదుగుచు పరిపక్వత నొందకుండునట్లు వారిని అసమర్థులనుగా చేశాయి. **ఇప్పుడును మీరు బలహీనులై యున్నారు** కారా అని పౌలు తన పాఠకులకు సెలవిచ్చినప్పుడు, వారు తమ పిల్లచేష్టలను వదిలిపెట్టేయాలని అతడు వారిని సవాలు చేయుచుండెను. వారు విశ్వాసమును గూర్చి మరి ఎక్కువైనగ్రహింపునకు తమ్మునుతాము అప్పగించుకొన వలెననియు, తత్ఫలితంగా, మరి ఎక్కువ పరిశుద్ధ జీవితములు జీవింపవలెనని అతడు వారిని విన్నవించుకొన్నాడు.

**వచనము 3.** వారు ఆత్మ చేత (*pneumatikoi*; 3:1) ఏలబడుచున్న వారి వలె ప్రవర్తించుటకు బదులుగా, శరీరము చేత (*sarkikoi*; 3:3) ఏలబడుచున్నవారి వలె ప్రవర్తించుచుండిరని పౌలు కొరింథీయులపై ఆరోపణ చేశాడు. కొందరికి మాత్రమే అర్థమయ్యే తెలివి మరియు జ్ఞానము చేత పరవశులైన సభ్యులు ఇట్టి ఆరోపణ చేత నొచ్చుకొనబడుదురు. ఏలయనగా వారే ఆత్మసంబంధమైనవారై యుండిరని వారనుకొన్నారు. “మేము పరిపక్వత చెందాము” అని వారు స్వాధికారంతో చెప్పుకొను చుండిరి. ఏదేమైనప్పటికిని, వారు **యింకను శరీర సంబంధమైన మనుష్యులై యున్నారనే** రుజువును అపొస్తలుడు వారి ముందుంచాడు. వారిలో ఉండిన **అసూయ**

**మరియు కలహమే** వారి అపరిపక్వతకు గురుతై యున్నదని పౌలు స్వాధికారంతో సెలవిచ్చాడు.

ప్రతి మానవుని హృదయంలో దాగియున్న పాపిష్ఠియైన కోరికలను సూచించు సాంకేతిక చిహ్నముగా పౌలు, "శరీరము" (σάρξ, *sarx*) అనే పదమును క్రొత్త నిబంధనను రచించిన ఇతర గ్రంథకర్తల కంటె ఎక్కువగా ప్రయోగించాడు. ఇటువంటి కోరికలు తమ్మునుతాము యుక్తిగల లేదా మరి ఎక్కువ బాహాటమైన విధానాల్లో తేటతెల్లంగా విశదపర్చుకొంటాయి J. A. Motyer వ్రాస్తున్నాడు, "'శరీరము' పాపిష్ఠితనము యొక్క చైతన్య వంతమైన నియమమై యున్నది."[1] జ్ఞానమును వారిలో ఎవరు కను గొన్నారో యని వారు ఒకరితో నొకరు పోటీపడుచు, వాదించుచు అనావశ్యకమైన ఆర్భాటం చేస్తున్నంత వరకు, వారు ప్రభువునకు మరి ఎక్కువ సన్నిహితులగునట్లు వారిని నడిపించడం పౌలునకు కష్టమవుతుంది. వారు ఆత్మ సంబంధమైన మనుష్యులై యుండక శరీర సంబంధులై యున్నారను లక్షణములను ప్రదర్శించుచుండిన విధానమునుబట్టి పౌలు ఆశ్చర్యపోయాడు. ఆరంభంలో, వారు శరీర సంబంధమైన మనుష్యులై యుండిరి. ఆనాడు వారు కేవలము క్రీస్తు నందలి పసిబిడ్డలై యుండుటనుబట్టి ఈ విషయాన్ని స్పష్టంగా అర్థంచేసుకోవచ్చు. ఇప్పుడైతే, ఇన్ని సంవత్సరములు గడిచిన తరువాత, మరి ఎక్కువైన పరిపక్వత కొరకు వెతుకుతూ, పౌలు వారి నుండి ఎక్కువగా ఆశించుచుండలేదు. ప్రస్తుత పరిస్థితి నుండి వెనుకకు తగ్గి వారు తమకు తామే తీర్పు తీర్చుకొనవలెనని అతడు కోరాడు. **మనుష్య రీతిగా నడుచుకొనువారు కారా?** అని పౌలు వారినడిగాడు.

**వచనము 4.** పౌలు కొరింథు క్రైస్తవులను వాస్తవాలతో ప్రతిఘటించాడు: అది దేవుని ప్రత్యక్షతలో వేరూనినదైతే తప్ప (2:6), జ్ఞానము మరియు పాండిత్యము కొరకైన అన్వేషణలో అర్థం లేదు. ఒకడు, **నేను పౌలువాడను**, మరొకడు, **నేను అపొల్లోవాడను** అని స్వాధికారంతో చెప్పుకొంటూ, వెవ్వేరు పక్షములు ఏర్పడుచున్నంత వరకు, కొరింథీయులు ఆత్మసంబంధంగా యింకా పసిబిడ్డలే అయియుండిరి. అంతకు మునుపు, అపొస్తలుడు నాలుగు పేర్లు పేర్కొన్నాడు: "పౌలు," "అపొల్లో," "కేఫా," మరియు "క్రీస్తు" (1:12పై గల వ్యాఖ్యానమును చూడుము). ఇక్కడ ఈ జాబితా ఇరువురికి తగ్గింపబడింది. అనగా, కొరింథు సంఘంలో ఇప్పుడు ఏర్పడుచుండిన పక్షములు, పౌలు లేదా అపొల్లో పేరట మాత్రమే ఏర్పడుచుండినవని సూచిస్తుంది. పౌలుకు గొప్ప వాగ్ధాటి లేదు (2 కొరింథీ. 11:6). అపొల్లో, విద్వాంసుడు మరియు వాగ్ధాటిగలవాడు, లేఖనములలో బలమైనవాడై యుండెను (అపొ. 18:24). క్రీస్తు కొరింథు పట్టణాన్ని సందర్శించాడనే అభిప్రాయం తప్పవుతున్నంతగా, కేఫా కూడ కొరింథు పట్టణాన్ని సందర్శించాడనే అభిప్రాయం తప్పైపోతుంది. కేఫా మరొక పర్యాయం 3:22లో పేర్కొనబడుతున్నాడు, కాని ఏదైన ఒక పక్షానికి ప్రతినిధి యైయున్నట్టు కాదు.[2]

చిట్టచివరి ప్రశ్న, **మీరు మనుష్యులు కారా?** ఇది గ్రీకు భాషలో నిగూఢమైనదై యున్నది. తమ రాచభక్తి మానవులైన ఉపదేశకులను హత్తుకొని యుండునట్లు చేస్తూ, వారు క్రీస్తు చేత ప్రభావితము చేయబడని లౌకికమైన ప్రజల వలె ప్రవర్తించుచుండిరని

పౌలు భావించుచుండెనని స్పష్టమవుతున్నది. వారు ఏమాత్రమును ఆత్మసంబంధమైన మనుష్యులు కారు, గాని క్షుణ్ణంగా శరీరంచేత చెరపట్టబడినవారై యుండిరని వారి ప్రవర్తన సూచించుచుండింది. క్రీస్తు శరీరంలో (సంఘంలో) అగత్యమై యుండిన ఏకత్వము విషయమై వారు ఎటువంటి మెప్పునైనను చూపించలేదు (1:10).

**వచనము 5.** "ఎవడు?" (τίς, *tis*) అనే గ్రీకు పుల్లింగ ప్రశ్నార్ధకమైన సర్వనామము, సామాన్యంగా "ఏమిటి?" (τί, *ti*) అనే నపుంసక లింగముతో మార్పిడి చేయబడటం జరుగుతుంది. పౌలు, "అపొల్లో ఎవడు? పౌలెవడు?" అని ప్రశ్నిస్తూ పుల్లింగమును ప్రయోగించాల్సి యుండిందని ఆంగ్లములోనికి భాషాంతరీకరణము చేయబడిన బైబిలును చదువువారు భావింపవచ్చు. అయితే పౌలు, దానికి బదులుగా, **అపొల్లో ఏమైయున్నది? పౌలు ఏమైయున్నది?** అనంటూ నపుంసక లింగమును ప్రయోగించాడు. నపుంసక లింగములోని సర్వనామములను ఉపయోగిస్తూ దేనినైనా తెలియజెప్పాలని అపొస్తలుడు భావించియుండినట్లయితే, ఈ ఇరువురు ఉపదేశకుల చేత చేయబడిన పని మొత్తం మీదకు మన దృష్టిని కేంద్రీకరింపజేయాలని బహుశా అతడు కోరుకొని యుండవచ్చు.[3] కొరింథీయులు, కొరింథు పట్టణంలో ప్రకటింపబడిన వానికి, యేసునకు హాని కలిగిస్తూ, పట్టణంలో బోధించినవారి గూర్చి వారు మరి ఎక్కువగా నొక్కివక్కాణించుచుండిరనే విషయం నిశ్చయమయ్యింది. Gordon D. Fee ఇలా వ్రాస్తున్నాడు, "సంఘము యొక్క స్వభావము మరియు దాని నాయకత్వమును గూర్చి సమూలంగా తప్పుదారిపట్టింపబడిన వారి గ్రాహ్యము, ఈ సందర్భంలో ముఖ్యంగా ఉపదేశకుల పాత్ర, చర్చింపబడుతున్న ముఖ్య విషయమై యున్నది."[4]

ఉపదేశకులసేవారు, **మీరు వారి ద్వారా విశ్వసించిన దాసుల** కంటె తక్కువ కాదు, ఎక్కువ కాదని పౌలు పట్టుబట్టాడు. సత్యమును ప్రకటించడము ద్వారా క్రీస్తును మరియు ఆయన ప్రజలను సేవించుట ఘనతయై యున్నది; కాని క్రైస్తవులు ఈ ఉపదేశకులను ఉన్నత స్థానములలో ఉంచుతూ వారి చుట్టూ ఆ యా పక్షముల నేర్పరచుకొనినప్పుడు, ప్రభువు దాసులై యుండవలెనను ఉద్దేశం గలవారిని వారు అగౌరవపరుస్తున్నారు. పౌలు మరియు అపొల్లో వంటి గొప్ప ఉపదేశకుల విషయంలో కూడ అది వాస్తవమయ్యింది. అలాగైతే, ఈనాడు వారి తక్కువ సాధింపులను సాధింపగలుగుతున్న ఉపదేశకుల విషయంలో ఇది యింకా ఎంత ఎక్కువ వాస్తవమై యున్నది కదా!

పౌలు దేవునితో కలిగియుండిన సంబంధం విషయానికొస్తే, అతడు ఆయన "బానిసయై" (δοῦλος, *doulos*) యుండెను; కాని అతడు సంఘములతో కలిగియుండిన సంబంధానికొస్తే, అతడొక పరిచారకుడు లేదా "దాసుడై" (διάκονος, *diakonos*) యుండెను. అతడు గాని లేదా అపొల్లో గాని అందరు తమ యెదుట వంగి నమస్కరింపవలసిన ఉపదేశకులుగా తమ్మునుతాము ఉంచుకొనలేదనే విషయాన్ని పౌలు స్పష్టం గావించాడు. దేవుడు **ఒక్కొక్కరికి** [పౌలునకు మరియు అపొల్లోకు] **అనుగ్రహించిన అవకాశము** చొప్పున ప్రతి ఒక్కరు తన సొంత విధానములో ఆయనను సేవించుదురు. ఈ ఇరువురు కూడ ఏ పక్షమువారి రాచభక్తిని కోరలేదు. పౌలు మరియు అపొల్లో జతపనివారై యుండిన ప్రకారంగా, క్రీస్తునందు ఏకమై యుండిన ప్రకారంగా,

కొరింథీ క్రైస్తవులు సహితం ఏకమై యుండవలెను. సేవ, పరువు కాదు, క్రైస్తవ పరిపక్వతకు గురుతై యుండింది.

**వచనము 6.** సంఘములో ఉపదేశకుల పాత్ర ఏమైయున్నదో స్పష్టంగా తెలియజెప్పడానికి, పౌలు వ్యవసాయమును గూర్చిన ఒక దృష్టాంతమును నివేదించాడు. కొరింథులో, తొల్దలుత క్రీస్తును ప్రకటించినది అతడే. మొలకెత్తి వికసించుచుండిన విశ్వాసమును అపొల్లో పెంచిపోషించాడు. **నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను** అని పౌలు చెప్పుతున్నాడు. పౌలు మరియు అపొల్లో చేసిన పనులు ఒకదానిని మరొకటి పూరించుచుండినట్లుండినవి. పౌలు, అపొల్లోకియ్యాల్సిన పరపతిని అపొల్లోకిచ్చాడు. పౌలు మాటల్లో, ఈ ఇరువురు బోధకుల నడుమ నమ్మకద్రోహంతో కూడిన పోటీతత్త్వము ఉండినట్టి సూచన ఏదియు యిసుమంతైనా కనిపించదు. ఆత్మలు రక్షింపబడినప్పుడు, **దేవుడు వృద్ధి కలుగజేయుచుండెను.** కొరింథీయులు ఈ ఇరువురు దేవుని దాసుల విషయంలో, పక్షములను ఎవరి పేరిట ఏర్పరచుకొనినా, అది వారి బుద్ధిహీనతయై యుండెను. పౌలు మరియు అపొల్లో, క్రీస్తు మహిమపరచబడునట్లు సకల మానవ ప్రమాణములను నిరర్థకమైనవిగా పరిగణిస్తూ, వారు తెర వెనుక ఉండాలని ఆతురపడుచుండిరి (ఫిలిప్పీ. 3:8, 9).

**వచనము 7.** పౌలు మరియు అపొల్లో ఈ నేలపై ప్రయాసపడుచుండిన శ్రామికులై యుండిరి, అయితే కొరింథులోని సంఘమే, సంబంధిత పొలమై యుండింది. ఉపదేశకులందరు చేయగలిగిందెల్లా, నేలను సిద్ధంచేసి, విత్తనములు చల్లి, నీరు కట్టి, ఎరువులు వేయడం వరకే. విత్తనము నేలలో నుండి మొలకెత్తి అంకురించుట గూర్చిన అద్భుతముతో పోల్చినప్పుడు, ఈ ప్రయాసములన్నీ వెలవెలబోవుచుండినవి. దాసులు మరుగున పడిపోతున్నారు; **వృద్ధి కలుగజేసిన వాడు దేవుడే.** సంఘము, సిలువ వలన రూపుదిద్దుకొనుచుండిన శరీరమై యుండింది (2:2) ఎందుకనగా కృపకు సంబంధించిన దాని సందేశం అనేక మంది స్త్రీపురుషులను రక్షణ లోనికి నడిపించింది.

**వచనము 8.** ఒక విధంగా చూస్తే, పౌలు, అపొల్లో, మరియు దేవుని వాక్యము పట్ల విశ్వసనీయమైనవారై యుండిన ప్రతి ఉపదేశకుని మనస్సు, హృదయము, మరియు ప్రయాసములు, **ఒక్కటే.** సంబంధిత అవగాహన ఎన్ఆర్ఎస్వీలో బాగున్నది: “నాటువాడును, నీళ్లుపోయువాడును ఒకే ఉమ్మడి ఉద్దేశంగలవారై యున్నారు” అని భాషాంతరీకరణము చేయబడింది. అదే సమయంలో, ప్రతి ఒక్క ఉపదేశకుడు ఎవరి సామర్థ్యములు వారి విషయంలోనే విశిష్టమైనవైయున్న వ్యక్తియై యున్నాడు. సంఘాభివృద్ధి విషయంలో ఎవరి వంతుకు వారు పాటుపడుతుంటారు. చివరకు, మానవ హృదయములన్నిటిని దేవుడు వాటి వాటి వరుసలో వ్యవస్థీకరిస్తాడు. **ప్రతివాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును.** వారికి సత్యమును గూర్చి ఉపదేశించిన పౌలు, అపొల్లో, మరియు ఇతరుల ప్రయాసములను ప్రశంసించడం ద్వారా కొరింథులోని క్రైస్తవులు మంచి పని చేసినవారయ్యారు; కాని ముఠాతత్త్వపు విషయాలను పోల్చుకొనడం అనుచితమైన విషయమయ్యింది. వ్యక్తిగత ఇష్టాయిష్టాల కోసమని క్రీస్తు శరీరములోని ఐకమత్యమును వారు విభజించుట క్షంతవ్యముకాని విషయమై యుండింది.

"ప్రతి వాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనునని" (3:14 చూడుము) పౌలు తనను గూర్చి గాని, అపొల్లో గూర్చి గాని, ధ్వనింపులనుబట్టి ఇతరులను గూర్చి గాని చెప్పుకొనడం, ఎవరును ఎదురుచూడనిదై యున్నది. పౌలు ఇచ్చట పనిలో పెట్టుకొనబడిన వానికి ఇవ్వబడు "జీతము" విషయంలో (μισθός, *misthos*, గ్రీకు పదమును ప్రయోగించాడు [NASBలో] "జీతము" అనియు, రోమా. 4:4లో వలె, [NIVలో] "ఋణము" అనియు అనువదింపబడింది). జీతము, ఒకడు చేసిన పరిచారములకు చెల్లింపబడు డబ్బును సూచించుచున్నది. మరియు దేవుడు దైవభక్తిలేని వారిని రక్షించునప్పుడు జీతము పంచి యివ్వడని ఇదే అపొస్తలుడు సెలవిచ్చాడు. అతడు సువార్తను ప్రకటింపకుండా ఉండలేకపోయిన అయోగ్యుడైన దాసుడని పౌలు తననుతాను ఎంచుకొన్నాడు (1 కొరింథీ. 4:1; 9:16; 1 తిమోతి 1:15; లూకా 17:10 చూడుము). విశ్వాసి యొక్క నమ్మకము "అతనికి నీతిగా ఎంచబడుతుంది" (రోమా. 4:3; ఎన్ఐవి). పౌలు యొక్క నిలుకడైన సందేశం, మానవ యోగ్యత లేని తరుణంలో గల దేవుని కృపను గూర్చిన మాదిరియై యుండగా, మానవుల బాధ్యతను నొక్కివక్కాణించడానికి అపొస్తలుడు సంకోచించడం లేదు. పౌలు మనస్సులో ఉండిన జీతము, పగటి వేళ కేవలము ఒక గంట సేపు మాత్రమే పని చేసిన దాసులకు ప్రభువిచ్చినప్పుడు వారు తమ జీతమును పొందిన క్రమముపై కేంద్రీకరింపబడి యున్నది (మత్తయి 20:8). నీతిమంతులముగా తీర్చబడుట యోగ్యతనుబట్టి చెల్లింపబడు జీతము కాదు, కాని అది ఒకడు తన ప్రవర్తనలో ప్రదర్శించు విశ్వాసము యొక్క ఫలితమై యున్నది (రోమా. 2:13).

**వచనము 9.** "దేవుని" అనే షష్ఠీ విభక్తి, గ్రీకు వాక్యములో మొదట 3:9లో వచ్చుచున్నది. అక్షరార్థంగా చూచినట్లయితే, "ఏలయనగా మేము దేవుని యొక్క జతపనివారమై యున్నాము" అని అది చెప్పుతున్నది. కచ్చితమైన ఉద్ఘాటింపు దేవుని మీద ఉంచబడుతున్నది. సకలమైన క్రైస్తవ ప్రయాసములకు కేంద్రం దేవుడే అని పౌలు స్పష్టంగా తెలియజెప్పాడు. పౌలు మరియు అపొల్లో, కనీసం ప్రస్తుత సాదృశ్యమును గూర్చిన ప్రస్తావననుబట్టి, ఇట్టి సామర్థ్యంలో వారు కేవలము దాసులై యుండినప్పటికిని, వారు **దేవుని జతపనివారై యుండిరి.** క్రీస్తు దాసుడు తన ప్రాముఖ్యతను దేవునితో గల సంబంధము నుండి రాబట్టుకొంటాడు. ఒకడు తన కోసమే, స్వీయ గొప్పతనమునుగాని, లేదా స్వీయాతి శయమును గాని కోరుకొనడానికి అవకాశంలేదు. శరీరము స్వతఃస్సిద్ధంగా ఒక్కటే. కొరింథీయులు **దేవుని వ్యవసాయము** మరియు **దేవుని గృహమునై** యుండిరి. అదివరకే, తన పోలిక వ్యవసాయమును గూర్చిన ఉపమాలంకారము నుండి గృహమును గూర్చిన ఉపమాలంకారమువైపు మళ్లుతుందని అపొస్తలుడు ఎదురుచూచుచుండెను (3:10-17). పౌలు ప్రయోగించుచుండిన అర్థాలంకారముల గూర్చి - "జత పనివారు," "వ్యవసాయము," "గృహము" మొ|| - అతడు యింకా ఎక్కువ వివరములను తెలియజెప్పవలసి యుండెనని పాఠకుడు ఒత్తిడి చేయకూడదు. పౌలు చెప్పుచుండిన విషయం, చేయబడుచుండిన ప్రతి ఒక్క పనిలో దేవునికియ్యబడాల్సిన ప్రాధాన్యత గూర్చి ఆందోళన చెందుచుండినంతగా, దేవుని దాసుల నిర్దిష్టమైన పనుల గూర్చి అంత ఎక్కువగా ఆందోళన చెందుచుండలేదు.

శరీరము (సంఘము) యొక్క సమైక్యత యొక్క ప్రాముఖ్యత గూర్చి అతడు చెప్పుచుండినది విదితమయ్యింది.

## దేవుని గృహము; దేవుని ఆలయము (3:10-17)

అపొల్లో మరియు తన చేత చేయబడిన పనులను కొరింథీయుల యెదుట ఉంచుతూ, క్రైస్తవుల చేత అనుభవింపబడుచుండిన కృప, మరియు శరీరము యొక్క పరిపక్వతను మరియు సమైక్యతను బలపర్చు విషయంలో తత్ఫలితంగా తలెత్తు ప్రతి విశ్వాసి యొక్క బాధ్యత వైపు అపొస్తలుడు నైపుణ్యంతో వెనుదిరిగాడు. ఇట్టి ప్రక్రియలో, పౌలు తన పాఠము యొక్క అన్వయింపును ఉపదేశకుల నుండి యావత్తైన సంఘం మీదికి మళ్లించాడు. కొరింథు పట్టణంలోని ప్రతి ఒక్క క్రైస్తవుడు నిర్మాణము మరియు దాని కట్టడము సంబంధమైన దృఢత్వము కొరకు అందించబడాల్సిన తన సొంత మద్దత్తు భాగాన్ని పరీక్షించుకొనవలసిన అవసరముండింది. చివరగా, సంఘాన్ని ఒక కట్టడము లేదా గృహముతో పోల్చడము చాలనిదై యుండిందని వారు తెలుసుకొనవలెనని పౌలు ఆశించాడు. వాస్తవంగా, క్రీస్తు సంఘం, దేవుని ఆలయమై యున్నది. అందులో దేవుడు నివసిస్తాడు.

### "మీరు ఎలా కట్టుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి" (3:10-15)

**10దేవుడు నాకనుగ్రహించిన కృప చొప్పున నేను నేర్పరియైన శిల్పకారుని వలె పునాది వేసితిని; మరియొకడు దాని మీద కట్టుచున్నాడు; ప్రతి వాడు దాని మీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను. 11వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసు క్రీస్తే. 12-13ఎవడైనను ఈ పునాది మీద బంగారము, వెండి, వెలగల రాళ్లు, కఱ్ఱ, గడ్డి, కొయ్యకాలు మొదలైన వాటితో కట్టినయెడల వాని వాని పని కనబడును, ఆ దినము దాని తేటపరచును, అది అగ్ని చేత బయలుపరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును. 14పునాది మీద ఒకడు కట్టిన పని నిలిచిన యెడల వాడు జీతము పుచ్చుకొనును. 15ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టము కలుగును, అతడు తనమట్టుకు రక్షింపబడును గాని అగ్నిలో నుండి తప్పించుకొన్నట్టు రక్షింపబడును.**

**వచనము 10.** పౌలు మరియు అపొల్లో క్రీస్తును మరియు ఆయన సంఘమును సేవించారని క్రైస్తవులు గ్రహించగలుగునట్లు అపొస్తలుడు వ్యవసాయము మరియు భవన నిర్మాణశాస్త్ర సంబంధమైన ఉపమాలంకా రములను ఉపయోగించాడు. ఈ ఇరువురిలో ఏ ఒక్కనికైనను స్వతంత్ర పరపతి లేదు. గనుక కొరింథు క్రైస్తవులు వారి రాచభక్తిని కనుపర్చుకో టానికి ఈ ఇరువురిలో ఏ ఒక్కరి పక్షం వహించినను, వారు ప్రభువును అగౌరవపర్చినట్లే. సంఘము, ఈ ఇరువురు దాసులు ప్రయాసపడిన వ్యవసాయమై యుండింది.

మరొక విధంగా ఆలోచించనట్లయితే, సంఘము దేవుని కట్టడమై యుండింది.

"కట్టడము"ను గూర్చిన ఉపమాలంకారము ఉపయోగింప బడుట వలన, అపొల్లో మరియు తాను చేసిన పనులకు సంబంధించిన కొన్ని విషయాలు వ్యవసాయము గూర్చిన ఉపమాలంకారములో వెల్లడింప బడని వాటి పట్ల దృష్టిని కేంద్రీకరింపజేయడానికి పౌలునకు వసతి కల్పించింది.

దేవుని కృప చేత, కొరింథులోని సంఘానికి పౌలు **పునాది వేశాడు.** అపొస్తలుడు తనను తాను, "నేర్పరియైన శిల్పకారుడు" ἀρχιτέκτων (*architektōn*, "a chief craftsman") అని పిలుచు కొంటున్నాడు.[5] నిర్మాణకుడు అనే కోణంలో పకాలంకారముగా చూచినట్లయితే, పౌలు కొరింథులోని సంఘమునకు పునాది వేశాడు; అపొల్లో ఆ పునాది మీద కట్టుచువచ్చాడు. అతడు బాగుగా నిర్మించాడు, కాని ఇతరులు కూడ తమ వంతు తోడ్పాటు అందజేయాల్సి వుండింది. కొందరు వివేకముతో నిర్మిస్తారు; ఇతరులు అజాగ్రత్తతో కట్టవచ్చు లేదా అధమమైన వస్తువులు వాడవచ్చు. ప్రస్తుతానికి, ఇతరులు నిర్మించుచున్న తీరు గూర్చి యోచించాలి గనుక తనను మరియు అపొల్లోను పక్కనబెట్టి ముందుకు సాగాలని అపొస్తలలుడు ఆశించాడు. ఏక వచన విశేషణమును మరియు వర్తమాన కాలమును ప్రయోగిస్తూ, అతడు వేసిన పునాది గూర్చి, **మరియొకడు దాని మీద కట్టుచున్నాడు** అని రచించాడు

పౌలు మనస్సులో ఉండిన మరియొక నిర్మాణకుడు అపొల్లో కాదని స్పష్టమవుతున్నది. అపొల్లో, పట్టణంలో లేడు (1 కొరింథీ. 16:12). పౌలు కొరింథులో ఉండిన మరొక అనామిక ఉపదేశకుడెవరినో ప్రస్తావించు చుండినట్లు కనబడుతున్నది, బహుశా విభజనను ప్రోత్సహించు నిమిత్తమై అపొల్లో పేరును ఉపయోగించుకొనుచుండిన మరొకడై యుండవచ్చు. ఆ వ్యక్తికి సంబంధించినంత వరకు, **ప్రతి వాడు దాని మీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను** అంటూ పౌలు హెచ్చ రిస్తున్నాడు. "నేనొక ఉపదేశకున్ని" అని తనను గూర్చి తానే భావించుకొనువాడు, తనకు మాత్రమే గాక సంఘమునకు సహితం గొప్ప హాని చేయవచ్చు. యాకోబు వలె, క్రైస్తవ ఉపదేశకుడై యుండగోరు ప్రతి ఒక్కడు తాను చేపట్టుచున్న బాధ్యత విషయమై బహు జాగ్రత్తపరుడై యుండాలని పౌలు హెచ్చరిస్తున్నాడు (యాకోబు 3:1 చూడుము).

**వచనము 11.** కొరింథు పట్టణంలో పౌలు వేసిన పునాది "యేసు క్రీస్తు, అనగా సిలువవేయబడిన యేసు క్రీస్తే" అయియుండెను (2:2). కట్టబడియున్న దాని మీద కట్టుటకు చేయబడు ఏ ప్రయత్నమైనను, ఆ యా ఉపదేశకుల పట్ల కనుపరచబడు రాచభక్తి ఆధారంగా విభజనలు ఏర్పడుటకు హేతువైన యెడల, అది పౌలు వేసినది గాక మరొకరు వేసిన పునాది అవుతుంది. కొరింథీయులు అనుభవించుచుండిన విభజనలు అంతకు మునుపు వేయబడిన అసలైన పునాదిని తృణీకరింపబడిందని సూచించాయి. జీవమును, రక్షణను, మరియు నిరీక్షణను కనుగొన నుద్దేశించువాడు **ఎవడైనను, వేయబడినది గాక మరొక పునాది వేయనేరడు.** మానవ జ్ఞానముపై ఆధారపడుట అనగా, క్రీస్తు శరీరమును విభజిస్తూ పౌలు వేసిన పునాదిని నిరాకరించుటయే; నిజానికి, అది క్రీస్తును తృణీకరించడమే అవుతుంది. క్రీస్తు యొక్క సంఘముగా నిలిచియుండగోరు వారికి పోటీ పడుచుండు పునాదుల గూర్చిన ప్రస్తావన రానేరాదు.

**వచనములు12, 13.** కొరింథులోని సంఘమునకు పౌలు క్రీస్తునందలి పునాది

వేశాడు; అనగా, క్రైస్తవ సిద్ధాంతమునకు సంబంధించిన ప్రాథమికాంశములను అతడు వారికి బోధించాడు. శ్రమనొందనై యుండిన మెస్సీయ విషయమై దేవుడు చేసిన వాగ్దానము గూర్చి వారు నేర్చుకొన్నారు, మరియు ఆ వాగ్దానము యొక్క నెరవేర్పు యేసే అని వారికి నేర్పింపబడింది (లూకా 24:46, 47; అపొ. 17:3). ఈ ప్రాథమికాంశములను మించి, క్రైస్తవులు దినదినం ఎదుగవలసి యున్నదని పౌలు నొక్కివక్కాణించాడు. బలమైన ఆహార పోషణ ఆవశ్యకమైయున్న చిన్నపిలలు (1 కొరింథీ. 3:2), నీటి నిమిత్తము స్థిరముగా వేరుపారిన మొక్కలు, గట్టి పునాది అగత్యమైయుండు కట్టడము గూర్చిన సాదృశ్యములను ఉపయోగిస్తూ విశ్వాసము మరియు విశ్వసనీయతలో ఎదుగుట గూర్చి తెలియజెప్పాడు. కొరింథు పట్టణంలోని సంఘ నిర్మాణము నిమిత్తమై వేయబడిన పునాది దాని సరైన చోట వేయబడిందని పౌలు ఆత్మస్థైర్యంతో చెప్పగలిగాడు. అయితే అదే పునాది మీద కట్టబడుచుండిన కట్టడముల ప్రక్రియ సరిగా కొనసాగుతున్నదో లేదో అని అతనిలో ఆశించినంత నమ్మకం లేకుండింది. కొరింథులో బోధింపబడిన ఉపదేశము మరియు దాని అభ్యాసము రెండు వెవ్వేరు విధములైన నిర్మాణ పనులకు ప్రయోజనపడు వస్తువుల శ్రేణికి సంబంధించినదై యుండింది. కొందరు విశ్వాసమందు స్థిరులును, దేవుని మహిమార్థమై జీవించుచుండిరి, అయితే ఇతరులలో మంచిదేదియు కనబడలేదు.

కట్టడపు పనులకు ఉపయోగింపబడు వస్తువుల విషయంలో అపొస్తలుడు ఉపయోగించుచుండిన సాదృశ్యము గూర్చి ఎక్కువ లోతుగా ఆలోచించాల్సిన అవసరం లేదు. దృఢమైన కట్టడమును కట్టడానికి రాయి మరియు కట్టె ప్రయోజనపడు విధంగా బంగారము మరియు వెండి ప్రయోగాత్మకంగా ప్రయోజనపడవు. పౌలు ఉపయోగిస్తున్న సాదృశ్యము నిర్మాణాలంకారము కంటె ఎక్కువగా కట్టడము యొక్క అందము మరియు చక్కదనము గూర్చి మాటలాడుతున్నది. భవన నిర్మాణ నిపుణుడు తాను కట్టిన లేదా కట్టించిన ఏదైన ఒక నిర్మాణము అతని ఆలోచనలు మరియు అంచనాల మేరకు దృఢమైనదై యున్నదను తృప్తి కలిగితే తప్ప, అతడు దానిని **బంగారము, వెండి, మరియు వెలగల రాళ్ల** చేత అలంకరించడు. క్రీస్తు అనే పునాది మీద కట్టబడినది, మనుష్యులు చెల్లించగల అత్యంత విలువైన విషయాలకు సరిసమానంగా యోగ్యమైనదై యున్నదని పౌలు సూచించాడు. **దేవుని మహిమ కొరకు నిర్మించడమే, బంగారము, వెండి, వెలగల రాళ్లతో నిర్మించినట్లవుతుంది.** క్రీస్తునకు బదులుగా పౌలు మరియు అపొల్లో మీద రాచభక్తిని నిర్మించుకొనడం, విభజించే మానవ జ్ఞానమునకు సంబంధించిన మార్గములో వెళ్తూ, సృష్టికర్తయైన ప్రభువునకు అయోగ్యమైనదై యుండు **కట్టె, గడ్డితో** కుటీరమును కట్టుకొన్నట్లవుతుంది. క్రీస్తు తన సంఘమును దానికి విరోధంగా లోకము తీసికొనివచ్చు ఏ విషయాన్నైను తట్టుకొనగల ఆత్మసంబంధమైన విషయాలతో నిర్మించాడు. మనుష్యులు సంఘమును తమకిష్టమైన విధంగా మార్చుకొన్నప్పుడు, తత్ఫలితంగా తయారయ్యే నిర్మాణం, కూలగొట్టబడవచ్చు లేదా కాల్చివేయబడవచ్చునని పౌలు ఘోషించాడు. సంఘం దానిలో సభ్యులైయున్న ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా సంబంధించినది కాదు గాని, అది యావత్తు సంఘం అనేది అపొస్తలుని అంశమై యుండింది. మనుష్యులు వారి సొంత నీతినిబట్టి వ్యక్తిగతంగా

రక్షింపబడరు. దేవుని కృప సకల మానవులు అగత్యమై యున్నది. అందరిలోను "కఱ్ఱ," "గడ్డి," లేదా "కొయ్య కాలు" ఎంతో కొంత మేరకు ఉన్నవి.

సహజంగానే, తాను వేసిన పునాదిపై కట్టునప్పుడు తగు జాగ్రత్త వహించాల్సి వుంటుందని పౌలు విన్నవించుకొన్నప్పుడు, అతడు దేవుని ప్రజలతో కూడిన సమాజము అనగా, సంఘము గూర్చి మాటలాడుచుండెను. అతడు కొరింథులోని సంఘం గూర్చి తెలియజెప్పిన విషయాలు ప్రతి చోట, ఆ మాటకొస్తే, ప్రపంచమందంతటను ఉన్న సంఘ సమాజము గూర్చి కూడ అంతే ఉద్ఘాటనతో చెప్పబడవచ్చు. వ్యక్తిగత క్రైస్తవులు క్రీస్తును మొట్టమొదటిసారి తమ స్వరక్షకునిగా స్వీకరించిన తరువాత ఎంతో జాగ్రత్తతో తమ్మునుతాము కట్టుకొనుచుండుట ఎంతో ప్రశంసనీయమైనదై యుంటుంది, అయితే ఈ సందర్భంలో పౌలు, ఒకడు తన వ్యక్తిగత విశ్వాసమును వ్యక్తిగతంగా దృఢపర్చుకొనుట గూర్చి మాటలాడుచుండలేదు.

3:12, 13లో, "ఎవడైనను ఈ పునాది మీద . . . కట్టిన యెడల" అంటూ, పౌలు షరతుతో కూడిన ఒక వాక్యమును మొదలుపెట్టాడు. కొన్ని సాధ్యతల జాబితా ఇచ్చిన తరువాత, సంబంధిత ఆలోచనను పూర్తిచేయడానికి అతడిప్పుడు సంసిద్ధుడై యుండెను. కట్టడ నిర్మాణకుడు చేపట్టు నిర్దిష్టమైన పని అది ఏ రకమైనదో వెంటనే స్పష్టంగా తెలియకపోవచ్చు; ఏదేమైనా, కాలము గడిచిపోయిన కొలది ప్రతి **వాని పని** యొక్క లక్షణం సకాలంలో స్పష్టమవుతుంది. గ్రీకు భాషలోని షరతులతో కూడిన ఈ విధమైన వాక్యములో, చేదర్థకమైన ఉపవాక్యం (". . . నట్లయితే" అనే వాక్యం) వాస్తవమైనదని భావింపబడుతుంది. వాస్తవానికి, కొరింథులోని ఉపదేశకులు, పౌలు వేసిన పునాదిపై నానా విధాలుగా కట్టారు. ప్రతి ఒక్కడు కట్టిన విధానం సకాలంలో, నిశ్చయంగా **అగ్ని చేత బయలుపరచబడును**. దేవుని ఏర్పాటు ప్రకారమైన **ఆ దినమున**, ప్రతి **వాని పని** యొక్క లక్షణము పరీక్షింపబడును.

పౌలు చేయుచున్న హెచ్చరిక గూర్చిన విశాలమైన రూపురేఖలు స్పష్టమై యున్నవి. కాని ఒకడు పౌలు మాటలను జాగ్రత్తతో పరీక్షించి చూచినట్లయితే అతని తర్కము అదనపు పొంతనపై ఆధారపడుతున్నదని తెలుస్తున్నది. ఉదా|| "అది అగ్ని చేత బయలుపరచబడును" అనే పదబంధములో, "అది"కి పూర్వగామిగా నున్న సర్వనామమేమిటో, నిర్ధారించుటకు కష్టంగా ఉన్నది. అగ్ని చేత ఏ విషయం బయలుపరచ బడుతుంది? ప్రతి వాని పని అగ్ని చేత బయలుపరచబడుననేది ఇందులో ఉన్న అభిప్రాయం కావచ్చు, లేదా అగ్ని చేత ఆ దినము బయలుపరచ బడునని పౌలు భావించియుండవచ్చు. ఈ రెండు అభిప్రాయాలు సందర్భోచితంగా ఉన్నాయి; కాని అగ్ని సర్వసాధారణంగా తీర్పు తీర్చబడు దినముతో సంబంధంగలదై యున్నందు వలన, (ఉదా|| 2 థెస్స. 1:7; హెబ్రీ. 10:27 చూడుము), సార్వత్రిక తీర్పు నిమిత్తమై ప్రభువు తిరిగి వచ్చు దినము అగ్నితో కూడినదై యుంటుందని అపొస్తలుడు చెప్పుట సంభావ్యమే. అగ్ని, మాలిన్యములను తొలగిస్తుంది, యథార్థమైన పదార్థమును మరి ఎక్కువ మహిమగలదానిగాను, బలమైనదానిగాను మిగుల్చుతుంది.

"వాని వాని పని కనబడు, ఆ దినము" ప్రభువు తిరిగి వచ్చు దినమై యుండుట సంభవమే, కాని మరొక సాధ్యత కూడ ఉన్నది. సంఘము పరీక్షలను

ఎదుర్కొననైయున్న కాలములను అపొస్తలుడు సూచించుచుండవచ్చు. "అగ్ని" ఈ జీవితంలో ఎదురయ్యే శోధనలకు కూడ ఒక రూపకాలంకారమై యున్నది (1 పేతురు 1:7 చూడుము). ఈ పరీక్షలనేవి, శోధనలనేవి, భక్తిహీనుల చేత మొదలుపెట్టబడిన హింసల వలన, అబద్ధ బోధకులు విసరుచుండు సవాళ్ల మూలమున, లేదా క్రైస్తవుల మధ్యనే నెలకొనియుండు అంతరంగ కలహముల వలన కలుగవచ్చు. ఒకడు క్రీస్తు అనే పునాదిపై కట్టుచుండు నిర్మాణము యొక్క లక్షణము, ఈ జీవితంలో ఎదురయ్యే శోధనలను, పరీక్షలను ఎదుర్కోడానికి, సహించడానికి విశ్వాసులకు గల సహనంతో ఎంతో గొప్ప సంబంధంగలదై యున్నది. గడ్డి, కఱ్ఱ, మరియు ఇటుకలను ఉపయోగిస్తూ వాటి ఇళ్లను నిర్మించుకొనిన మూడు చిన్న పందుల గూర్చిన పిల్లల కథ కంటె ఎక్కువ భిన్నముగాలేని విషయాన్ని పౌలు తెలియజెప్పు చుండవచ్చు.[6] ఈ కథ ప్రకారం, పందులు కట్టుకొన్న ఒక్కొక్క ఇంటి తలుపు యెదుట ఒక తోడేలు వచ్చి నిలువబడిన ఒక రోజు వచ్చింది. అవి తమ ఇళ్లను కట్టుకొనుటకు ఉపయోగించిన వస్తువుల నాణ్యతను లేదా లక్షణమును లేదా యోగ్యతను ఈనాటి పరీక్ష బయలుపరచింది. అదే విధంగా, ప్రతి క్రైస్తవుడు, ప్రతి క్రైస్తవ కుటుంబము, మరియు ప్రతి క్రైస్తవ సంఘం పరీక్షలు ఎదుర్కొను దినములు వచ్చును. అలాంటప్పుడు, వ్యక్తులైనా, కుటుంబాలైనా, లేదా సంఘాలైనా, పరిశుద్ధాత్మ బయలుపరచిన విషయాలపై వారి విశ్వాసమును మరియు ప్రవ ర్తనను ఎంత బలముగా కట్టుకొంటే, అంత బలముగా వారు పరీక్షలు ఎదురయ్యే దినములలో వాటికి తట్టుకొని బలముగా, దృఢముగా నిలిచి ఉంటారు. దేవుని ప్రత్యక్షతలను తెలుసుకొని, వాటికి లోబడువారు శోధకుడు వారి మీదికి ఏమి విసరినా, దానిని ఎదొర్కోడానికి తమ్ము నుతాము సంసిద్ధం చేసుకొనియుంటారు.

**వచనము 14.** సువార్త విత్తనము చల్లినవారికి మరియు విత్తబడిన విత్తనమునకు నీరు పోసి దానిని పోషించినవారికి ఇయ్యబడు "ప్రతిఫలము," లేదా "జీతము" గూర్చి పౌలు ఇంతకు మునుపు రచించాడు (3:8). "ప్రతిఫలము" అనే పద ప్రయోగం తప్పైన ప్రకటన కాదు. ప్రతి వాని పనిని అగ్ని పరీక్షంచినప్పుడు, దృఢముగా కట్టిన శ్రామికులు **తమ జీతము** పొందుదురు. పౌలు ఆలోచనలలో కొంత ఉద్రిక్తత ఉన్నట్టు కనబడుతున్నది. రక్షణ, కేవలము దేవుని కృపకు సంబంధించిన విషయమై యున్నది (ఎఫెసీ. 2:8), కాని పాపులు సువార్త పట్ల వారికున్న ప్రేమ మరియు దానియందుంచిన విశ్వాసము మూలమున సువార్తకు లోబడినప్పుడు, వారి మీద దేవుడు తన కృపను ముమ్మరంగా కుమ్మరిస్తాడనేది కూడ నిజమే.

కఱ్ఱ, గడ్డి, లేదా కొయ్యకాలు చేత కట్టబడినది సహితం, బహు బలంగా నిర్మింపబడిన నిర్మాణముగా కొంచెమునేపైనా కనబడునట్లు కప్పబడవచ్చు. నిర్మాణ పనుల్లో ఉపయోగింపబడుతున్న ఆ యా వస్తువుల గూర్చి పౌలు చేయుచున్న హెచ్చరికలను సంఘం ఆలకించుచున్నట్లయితే, అది తనను తాను నిలకడగా పరీక్షించుకొను చుండును. స్వయం పరీక్ష చేసుకోడానికి సమయమును చేజిక్కించు కొనడం కష్టమైన విషయమేమీ కాదు. ఆరాధన నిమిత్తం కూడుకొను సంఘ సమావేశం, వారికి వీనుల విందైన వినోదం కలిగించాలని ఆశించేవారి ఆశలు తీరుస్తుందా? దేవుని గూర్చిన మన అనుభూతులు సత్యము కొరకైన మన ఆందోళనలు మరియు క్రైస్తవ

విశ్వాసము గూర్చిన తెలివి కొరకైన కోరికలను అధిగమించినపై ఉంటున్నాయా? క్రైస్తవులు అపొస్తలిక పునాదిపై జాగ్రత్తగా కట్టవలసిన అవసరం పౌలు కొరింథీయులకు వ్రాసిన ఉత్తరంతో యింకా తీరలేదు.

**వచనము 15.** తీర్పు తీర్చుచున్న అగ్ని వచ్చినప్పుడు, ప్రతి వాని పని బయలుపరచబడినప్పుడు, కఱ్ఱ, గడ్డి, మరియు కొయ్యకాలుతో కట్టిన ఉపదేశకులు వారి పని **కాల్చివేయబడుట** చూతురు. దేవుని మహిమార్థమై జీవించగలిగి యుండిన అనేకులు దేవునికి బదులుగా, వారు లోకమును హత్తుకొని జీవించుటకే తమ్ము నుతాము అప్పగించుకొన్నారని తెలుసు కొంటారు. వారి ఉపదేశకులు స్వయం - ప్రత్యారోపణముల మూలాన **నష్టపోదురు**; నశించుచున్నవారిని నిత్య జీవములోనికి తెచ్చుటలో ప్రభువుతో కూడ విశ్వసనీయమైన భాగస్వాములై యుండుటకు వారు విఫలులయ్యారని తెలుసుకొందురు.

యేసును తమ ప్రభువుగా కలిగియున్నవారికి ఉపదేశించుటలో స్వతః స్సిద్ధంగా కలిసియుండిన బాధ్యత గూర్చి తెలియజెప్పడానికి పౌలుఅరకొరయైన, ఐహికమైన సాదృశ్యమును ప్రయోగించుచుండెనని పాఠకుడు జ్ఞాపకముంచుకొనవలెను. James D. G. Dunn "వారు విశ్వాసులైన ప్పటికిని, వారి జీవితముల శ్రేష్ఠత, వారు తృటిలో రక్షింపబడినవారైన ట్లుండవచ్చునని" చెప్పినపుడు అతడు పౌలు యొక్క రూపకాలంకార భాషను సంపూర్తిగా పరిగణించలేదు.[7] "తృటిలో రక్షింపబడుట" గూర్చి చెప్పడానికి బదులుగా, మానవుల తప్పులను కృప సరిదిద్దుతుందని అపొస్తలుడు బోధించాడు. యథార్థ సౌహార్దము మరియు లోతైన విశ్వాసముగలవారు కొన్ని పర్యాయాలు అల్పమైన ఎంపికలు చేసుకొంటుంటారు. ఒకని ఉద్దేశములు ఉత్తమమైనవై యుండినప్పటికిని, అతడు దేవుని ప్రజలకు హాని కలిగించగలడు. దేవుడు, మనుష్యుల హృదయాంతరాళములను ఎరిగినవాడు, వారు అవివేకంతో పనులు చేసినప్పుడు సహితం ఆయన తన పనివారిని రక్షిస్తాడు.

**అగ్నిలో నుండి తప్పించుకొన్నట్టు** అనే సమస్యాత్మకమైన పదబంధము, దేవుని సంఘ నిర్మాణములో వారి ప్రయాసములు ఆశించినంతగా తోడ్పడకపోయినప్పటికిని లేదా లేశమాత్రమైనా సహాయకరంగా ఉండనప్పటికిని, దేవుని కృప ద్వారా కొందరు రక్షింపబడుదురనే ధ్రువీకరణము నుండి పక్కదారి పట్టించదు. అపొస్తలుడు కృపను ధ్రువీకరించు చుండెను, సంపాదించుకొనబడిన అనుగ్రహముల సంబంధమైన న్యాయబద్ధీకరణమును కాదు. అదే సమయంలో, కట్టవలెనని కోరుచుండువారు - అనగా, దేవుని ప్రజలకు ఉపదేశించువారు - ఏమాత్రమును నష్టపోకుండునట్లు తగు జాగ్రత్త వహించాల్సి వుంటుందని వారికి జ్ఞాపకము చేశాడు. ఔను, వారి ప్రయాసములు ప్రయోజన పడకుండా వ్యర్థం కాకూడదని అతడు ఆశించాడు. రానున్న లోకంలో మధ్యస్థమైనదైయుండు స్థలమునకు, అనగా పరలోకమునకు గాని లేదా నరకమునకు గాని వెళ్లనివారి కొరకైన స్థలమునకు సంబంధించిన రుజువును కొందరు పౌలు మాటల్లో గమనించారు. తాత్కాలిక పాపప్రాయశ్చిత్త స్థలము గూర్చిన అభిప్రాయము అపొస్తలిక యుగము తరువాతి కొన్ని శతాబ్దములలోనే విస్తారంగా వ్యాపించడం మొదలయ్యింది. "అతడు తనమట్టుకు రక్షింపబడును, గాని అగ్నిలో నుండి తప్పించుకొన్నట్టు

రక్షింపబడును" అనే మాటలు కొందరికి తాత్కాలిక పాపప్రాయశ్చిత్త స్థలము గూర్చి సూచిస్తాయి, కాని, "గాని, . . . అన్నట్టు" అనే మాటలు అపొస్తలుని ప్రకటనలోగల రూపకాలంకార స్వభావమును సూచిస్తున్నాయి. అక్షరాలా కాల్చివేసి కల్మషం తొలగించు మంటల గూర్చి భావింపబడుటలేదు.

## "మీరు దేవుని ఆలయమై యున్నారు" (3:16, 17)

**[16]మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? [17]ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల, దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.**

**వచనము 16. దేవుని ఆత్మ నివసించు దేవుని ఆలయము** వ్యక్తిగతమైన ఒక విశ్వాసి కాదు, కనీసం ఈ వచనంలో, కాదు. దేవుని ఆలయం సంఘం, విశ్వాసుల **సమాజం.** ప్రస్తుత సాదృశ్యంలో, సంఘ సభ్యులు దేవుని ఆత్మ నివసించు కట్టడమై యుంటున్నారు. దేవుని ఆత్మ, **మీలో నివసించుచున్నాడు** (ἐν ὑμῖν, *en humin*) అని పౌలు చెప్పుతున్నాడు – "మీలో," బహువచనమును ప్రయోగిస్తున్నాడు. బహువచనములో నున్న సర్వనామము 16వ మరియు 17వ వచనంలోను కనబడుతున్నది. అగత్యమైయున్న దేవుని ప్రజల ఐకమత్యము గూర్చి అపొస్తలుడు 1:10లో మొదలుపెట్టిన తన తర్కమును కొనసాగిస్తున్నాడు. దేవుడు తన ఆలయములో నివసిస్తాడని, సకల విశ్వాసుల సమావేశమే ఆ ఆలయమని తెలుసుకొని యుండుట వలన, క్రైస్తవులందరు కలిసికట్టుగా కట్టబడియున్నారు ఏలయనగా వారు దేవునితో కలిసికట్టుగా కట్టబడియున్నారు. కేఫా యెడల రాచభక్తి అని కొందరు, పౌలు యెడల ప్రభుభక్తి అని కొందరు, మరియు అపొల్లో అంటూ అతని యెడల రాచభక్తిని ప్రదర్శిస్తూ, ఆ యా పక్షములుగా విభజింపబడుట, ప్రభువును అగౌరవపర్చుటయే అవుతుంది. ఇదే పత్రికలో అటుతరువాత, అంశం విశ్వాసుల యొక్క వ్యక్తిగత నైతిక ప్రవర్తన గూర్చిన ఆందోళనగా మారిపోయినప్పుడు (6:19), క్రైస్తవుడు వ్యక్తిగతంగా ఆలయమై యున్నాడని చెప్పబడింది. దేవుని ఆత్మ వ్యక్తిగత విశ్వాసులలో నివసిస్తున్నాడు, కాని ప్రస్తుతం ఇది చర్చింపబడుతున్న అసలు విషయం కాదు.

Richard B. Hays పౌలు యొక్క మందలింపులోగల భావాన్ని చక్కగా అర్థంచేసుకొని ఇలా వివరిస్తున్నాడు:

> పునరుత్థానము మరియు రెండవ రాకడకు [Parousia] మధ్య నున్న కాలంలో దేవుడు లోకంలో ఏంచేస్తున్నాడు? పౌలు మాటల ప్రకారం, ముందుగానే వాటి నమూనాలచే తెలియజేస్తూ లోకము యొక్క సమాధానమును మరియు స్వస్థతను మూర్తీకరించు సమాజములను సృష్టించడానికి దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా పనులు చేస్తున్నాడు. దేవునికి మహిమ కలుగు విధంగా ఆయనను ఒప్పుకొను, ఆరాధించు, మరియు కలిసికట్టుగా ప్రార్థించు సమాజములు రూపుదిద్దుకొనుట దేవుని ప్రేమ

యొక్క ఫలమై యున్నది (ఉదా|| రోమా. 15:7-13 చూడుము).[8]

**వచనము 17.** ప్రశాంత చిత్తముగల హెచ్చరికను ప్రతిపాదించుట ద్వారా అపొస్తలుడు తన తర్కమును క్రోడీకరించాడు: దేవుడు తన ఆలయము అపవిత్రము చేయబడుటను చులకనగా చూడడు. అల్పమైన రాచభక్తి ప్రదర్శింపబడు విషయాల ఆధారంగా సంఘాన్ని విభజించడము దానిని నాశనము చేయడమవుతుంది. **దేవుడు వానిని పాడుచేయునని**, దేవాలయమును అపవిత్రము చేయువాడు లేదా చేయదలచువాడు తెలుసుకొనువలెను. దేవుని నివాస స్థలము యొక్క పవిత్రతను అతిక్రమించువానికి పౌలు ఎటువంటి ఆదరణనైనను ప్రతిపాదించలేదు. ఇటువంటి వాడు తేలికగా శిక్షింపబడునని లేదా అరుదుగా రక్షింపబడుననే దృక్పథాన్ని కూడ పౌలు వ్యక్తం చేయలేదు. దేవుని సంఘం, పరిశుద్ధ స్థలం. తదనంతర సంవత్సరాలలో, ఈ సాదృశ్యమును పేతురు విస్తృతంగా వివరించాడు. క్రైస్తవులు "సజీవమైన రాళ్లై" యున్నారని అతడు సెలవిచ్చాడు. వారు, ". . . బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, . . . ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు" (1 పేతురు 2:5).

**దేవుని ఆలయమై యున్న వారు, పరిశుద్ధులై** యున్నారని తన పాఠకులు తెలుసుకొనవలెనని పౌలు ఆశించాడు. అపొస్తలుడు, "ఆలయము" అని వివరించడానికి, ప్రాంగణములు, ద్వార మంటపములు, మరియు పవిత్రమైన ప్రదేశంలో చుట్టుముట్టబడియున్న వస్తుసామగ్రి పదిలంగా దాచబడు గదులతో సహా, దేవాలయమంతటిని విశదంగా వివరించడానికి (ἱερόν, *hieron*), నిర్దిష్టంగా నియమింపబడిన ఏదైన మరొక పదమును ఎన్నుకొని యుండవచ్చు. కాని అతడలా చేయలేదు. దానికి బదులుగా, అతడు లోపలి పవిత్ర స్థలమును, పరిశుద్ధ స్థలమును మరియు అతి పరిశుద్ధ స్థలమును (ναός, *naos*) సూచించు పదమును ఎన్నుకొన్నాడు. కొరింథు పట్టణంలోని క్రైస్తవులు, వారి పాపములు కడుగబడినవారై (అపొ. 22:16), నిత్య జీవము కొరకు విమోచింపబడినవారై, పరిశుద్ధులునై యుండిరి. ఇది ఉలికిపడజేయు ఘోషణయై యుండింది. వారిని మామూలుగా గమనించువారు, వారు పరిశుద్ధులుగాక, ఇతరమైనవన్నీ అయియు న్నారని అనుకొనవచ్చు. వారు విభజించు లక్షణముగలవారై యుండిరి. వారి మధ్య బట్టబయలై యుండిన పాపమును వారు సహించారు (5:1). కొందరు విగ్రహారాధనను పాక్షికంగా మాత్రమే నిలిపివేశారు (8:10). వారు ఒకరి నొకరు దూషించుకోడానికి లౌకికమైన న్యాయ స్థానములను ఉపయోగించు కొనుటకు మించి వెళ్లలేదు (6:7). అట్లయినను, దేవుడు వారిని పరిశుద్ధులనుగా, ఎంతో పరిశుద్ధులనుగా చేశాడు. గొఱ్ఱెపిల్ల రక్తం వారు దేవునితో కలిగియుండిన సంబంధాన్ని పూర్తిగా మార్చివేసింది. వారు పరిశుద్ధులై యుండవలెనని దేవుడు వారిని పరిశుద్ధులనుగా చేసిన ప్రజల వలె జీవించుచుండవలెనని పౌలు వారిని మందలించాడు.

# “సమస్తమునుమీవే” (3:18-23)

పౌలు కొరింథీయుల పట్ల మృదువైనవాడై యుండుట తప్ప, అన్నీ అయియుండెను. వారు తత్త్వవేత్తల గూర్చి కొరింథులోని బహిరంగ ప్రాంగణములలో అంచనా కట్టుచుండిన కుతర్కమునుబట్టి తమ్ముకు తాము అతిశయించుచుండిన వీరి గూర్చి పౌలు నిర్మొహమాటంగా మాటలాడాడు. 3:1, 2లో, నిజానికి, “నేను మీకు పరిపక్వతనొందిన పెద్దవారి నుద్దేశించినట్లు వ్రాయలేకపోతిని. మీరు శరీర సంబంధమైన మనుష్యులై యున్నారు, మీరింకను పసిబిడ్డల దశలోనే ఉన్నారని” పౌలు సెలవిచ్చాడు. పౌలు ఎవని స్వీయ ప్రాధాన్యత భావనచేతనైనను మరులుగొల్పబడలేదు, కాని అదే సమయంలో వారు దేవుని చేత పిలువబడినవారై యున్నారనే విషయాన్ని తన పాఠకులను మర్చిపోనీయలేదు. తాను సమర్థించుకోడానికి పౌలు యొద్ద సిద్ధాంతాలేవియు లేవు; తనకుండినదెల్లా, తాను దేవుని స్వరూపము లోనికి మలచదలచిన సమాజమే. ఒకానొక స్థాయిలో, ఈ కొరింథీయుల సమాజం పరిశుద్ధాత్మలో నిలిచియుండుటకును, దేవునికి లోబడి యుండుట ద్వారా గుర్తింపబడునట్లును ముందుకు వచ్చారు. ప్రభువు సంఘంలోని సభ్యులవలె, వారు మనస్సునందును తీర్పునందును ఐక్యమై యుండుట ద్వారా (1:10) మరియు వారు పంచుకొనుచుండిన తెలివి మరియు నిరీక్షణనుబట్టి గుర్తింపబడవలసినవారై యుండిరి.

**[18]ఎవడును తన్ను తాను మోసపరచుకొన కూడదు, మీలో ఎవడైనను ఈ లోకమందు తాను జ్ఞానినని అనుకొని యెడల, జ్ఞాని అగునట్టు వెఱ్ఱివాడు కావలెను. [19]ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే.**

**[20]-జ్ఞానులను వారి కుయుక్తిలో ఆయన పట్టుకొనును మరియు**

**-జ్ఞానుల యోచనలు వ్యర్థములని ప్రభువునకు తెలియును**

**అని వ్రాయబడి యున్నది. [21]కాబట్టి యెవడును మనుష్యుల యందు అతిశయింప కూడదు. సమస్తమును మీవి. [22]పౌలైనను, అపొల్లోయైనను, కేఫాయైనను, లోకమైనను, జీవమైనను, మరణమైనను, ప్రస్తుతమందున్నవియైనను రాబోవునవైనను సమస్తమును మీవే. [23]మీరు క్రీస్తు వారు; క్రీస్తు దేవునివాడు.**

**వచనము 18.** క్రీస్తును ప్రభువుగా సొంతం చేసుకొన్నంత మాత్రాన, మోసపోవుట విషయంలో అది క్రైస్తవులను ప్రతిరక్షితమైనవారిగా చేయదు. ఇది ఇలా వుండగా, క్రైస్తవులు మోసమునకు వింతైన విధంగా లోనగుచుందురనంటూ, ఒకడు దీనికి పూర్తిగా వ్యతిరేకమైన పరిస్థితి గూర్చి తర్కించవచ్చు. నమ్మకము, విశ్వాసములో ఒక ముఖ్యమైన వస్తుగతాంశమై యున్నది. సువార్త, వాగ్రూపంలో నున్న సందేశం, గనుక అది విశ్లేషణ మరియు అవగాహనకు పిలుపునిచ్చుచున్నది. దుర్మార్గులు మారుమనస్సు నొంది, తమ పాపములు ఒప్పుకొని, యేసును ప్రభువుగా అంగీకరించునట్లు వారిని ఒప్పించడానికి సువార్త సత్యములను స్పష్టంగా వ్యక్తంచేయగలవారిని, సందర్భోచితంగా సరైన పదబంధములను ప్రయోగించువారిని విశ్వాసులు పొగడుటకు ఉన్ముఖులై యున్నారు. కొరింథులో డాంబికులకు మరియు

అవకాశవాదులకు కొరతలేకుండింది. వారి మాటలను స్పష్టంగా గాక, మర్మసహితమైన మరియు మారువేషంలోనున్న జ్ఞానముతో మరుగుపరుస్తూ, వారు వంచించగలుగుచుండిరి. సంఘ చరిత్రయందంతటను, ఇటువంటివారు ఇతరులను పెడదారి పట్టించుచునే యుండిరి.

రెండవ శతాబ్దము మధ్య కాలములో, హాస్యకావ్య రచయితయైన Lucian, దగాకోరువాడైన "Peregrinus" అనే పేరు మోసిన ఒకని కథ చెప్పాడు. Peregrinus ఎలా క్రైస్తవుడయ్యాడో Lucian వర్ణించాడు. ఇతడు క్రైస్తవుడైన కొద్ది రోజుల్లోనే, "వారందరు చిన్న పిల్లల వలె కనబడునట్లు చేశాడు." ఇతడు వారి పుస్తకములను అనువదించాడు, తానే కొన్ని పుస్తకములు రచించాడు. Peregrinus చెరసాలలో వేయబడినప్పుడు, తన తోటి క్రైస్తవ సహోదరులు మరియు సహోదరీలు "అతనిని చెరసాలలో నుండి విడిపించడానికి తమ శాయశక్తులా ప్రయత్నించారు." అతనికియ్యడానికి చెప్పుకోదగినంత మొత్తంలో డబ్బు పోగుచేశారు. అతడు క్రైస్తవులను వర్ణించవలసి యుండిన సాధుత్వమును కూబషఊaఅ ఈ విధంగా క్రోడీకరించాడు: "కాబట్టి ఏ డాంబికుడైనా మరియు జిత్తులమారియైనా, ఆ యా సందర్భాల ద్వారా లాభం సంపాదించుకొంటూ, వారి [క్రైస్తవుల] మధ్యకు వచ్చినట్లయితే, ఈ సామాన్య ప్రజానీకంపై విధించడం ద్వారా అతడు ఆకస్మికంగా లభిస్తున్న ఐశ్వర్యమును అత్యంత శీఘ్రంగా సంపాదించుకోగలుగును."[9]

తన పాఠకులకు వినోదం కల్పించు నిమిత్తము Lucian కొంచెమును పెద్దదిగాచేసి చెప్పియుండవచ్చు. కాని అతని వర్ణన, వారు అసౌకర్యం కలుగుతున్న అనుభూతిలోనే విడిచిపెట్టబడిన కొందరు విశ్వాసుల అనుభవాలకు చాలినంత దగ్గరగా ఉన్నది. వారి పరపతికి తగ్గట్టుగా, క్రైస్తవులు క్షమించువారుగాను, నమ్మకముంచువారుగాను ఉండవలెనని ఆశిస్తారు. ఇటువంటి లక్షణాలను పౌలు ప్రోత్సహించాడు, అయితే ఎప్పుడో ఒకప్పుడు, విమర్శనాత్మకమైన ప్రశ్నలు వేయబడవలెనని ముందుజాగ్రత్త స్వాధికారంతో అపేక్షిస్తుంది. తెలివితేటలతో కూడిన ప్రసంగములు, మనస్సుకు హత్తుకొనే వాగ్ధాటి, మరియు మర్మసహితమైన తత్త్వముల వశమైపోవుట అనగా, తమ్మునుతాము వంచనకు అతప్పగించుకొనడమై యుండెనని అపొస్తలుడు కొరింథీయులకు తెలియజెప్పాడు. ఈ **లోక జ్ఞానము విషయంలో తాను జ్ఞానియై యున్నాడని** తలంచు క్రైస్తవుడు, అతని కాలములో, "ఆత్మ సంబంధంగా వివేకము కలిగింపబడినవారు" అని పిలువబడుతున్న వారితోపాటు, **జ్ఞాని అగునట్లు వెఱ్ఱివాడు కావలెను.**

**వచనము 19.** మానవులు వారి అవగాహనకు అంతుచిక్కని విషయాలను లోతుగా తరచిచూడాలనుకొన్నప్పుడు దేవుడు నవ్వు తుంటాడు, ఆయన ప్రభావితుడు కాడని పౌలు చెప్పుతున్నాడు. కొంచెం ఎత్తిపొడుపుగల మాటలతో, ఒక విధమైన ఈ లోక జ్ఞానమును, "ఈ లోకమందు తాము జ్ఞానులని" అనుకొనేేవారికి సరిపడే జ్ఞానమును అపొస్తలుడు అంగీకరిస్తున్నాడు (3:18). ఇటువంటి జ్ఞానము దాని పరిమితుల విషయంలో అజ్ఞానియై యున్నది. ఆమె తోటలోని ఏ చెట్టు ఫలమునైనను తినవచ్చుననియు, తత్ఫలితంగా ఆమె చావదనియు తెలుసుకొన్నప్పుడు హవ్వ ఆ

మాటల చేత ప్రభావితమయ్యింది (ఆది. 3:1-4). షీనారు మైదానములో నుండిన ప్రజలు ఆకాశములనంటునంత ఎత్తైన గోపురమును నిర్మించాలను పథకమును చేపట్టిన తరుణంలో వారు వారి యుగమునకు సంబంధించిన జ్ఞానముపై ఆధారపడ్డారు (ఆది. 11:4). మానవ జాతి యొక్క కథ దేవుడు మనుష్యుల భాషలను తారుమారు చేస్తూ వారిని చెదరగొట్టడంలో ఎల్లప్పుడు నిమగ్నమైయుండుట గూర్చినదై యున్నది. మనుష్యుల సొంత పాండిత్యము **దేవుని దృష్టికి వెఱ్ఱితనమే** అనే విషయాన్ని వారు మర్చిపోవుటకు వారి దురహంకారము మరియు గర్వము కారణమవుతాయి.

**జ్ఞానులను వారి కృత్రిమములలోనే ఆయన [దేవుడు] పట్టుకొనును** అని యోబు 5:13లో వ్రాయబడియున్న మాటలను ఉల్లేఖిస్తూ, పౌలు తన హెచ్చరికను ఉద్ఘాటించి పలుకుతున్నాడు. ఈ మాటలు యోబు యొక్క స్నేహితుడు ఎలీఫజు నోట వెలువడినవై యున్నవి. యోబు గ్రంథంలో నుండి ఎత్తి వ్రాయబడిన పదబంధములు క్రొత్త నిబంధనలోనికి అనేక చోట్ల అల్లుకొనబడునట్లు చేయబడినవి, కాని సంబంధిత పనులు మూడు పర్యాయాలు మాత్రమే సూటిగా పేర్కొనబడినవి. ఈ మూడింటిలోని రెండు ఎలీఫజు మాటల్లో నుండి సంగ్రహింపబడినవే (1 కొరింథీ. 3:19 [యోబు 5:13]; హెబ్రీ. 12:5 [యోబు 5:17]; మరియు మూడవది దేవుడు యోబుతో మాటలాడుచుండిన సందర్భములో నుండి తీసుకొనబడినది (రోమా. 11:35 [యోబు 41:11; 35:7లోని ఎలీహు మాటలు చూడుము]). దేవుని మార్గములను తెలుసుకొనుటలో మానవుడు ప్రదర్శిస్తున్న అసమర్థతను యోబు స్నేహితులు ఒప్పుకొంటూనే, మరొక ప్రక్క జ్ఞానము గూర్చి వారికి అంతా ఎరుకే అన్నట్టు వారు యోబుకు ఆదేశాలివ్వడమనేది వక్రోక్తియై యున్నది. ఈ స్థాయిలో, యోబు స్నేహితులు వారి సొంత కృత్రిమములలోనే పట్టుబడ్డారు.

**వచనము 20.** తాను తెలియజెప్పుచుండిన విషయాన్ని మరి ఎక్కువగా ఉద్ఘాటించడానికి, పౌలు కీర్తనలు 94:11 వైపు మళ్లుతున్నాడు. ఈ అనులేఖనము పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదములో నుండి (కీర్తనలు 93:11; కూశశ) తీసుకొనబడింది. అచ్చట దాని అవగాహన హెబ్రీ భాషలో ఉన్నదాని కంటె కొంచెం భిన్నంగా ఉన్నది. దేవుని చర్యలను గుణదోష పరీక్ష చేయడానికి మానవులు చేసే ప్రయత్నాలను దేవుడు కనిపెట్టి చూస్తూనే వున్నాడని అపొస్తలుడు ధ్రువీకరిస్తున్నాడు. మనుష్యులు ధైర్యవంతులై ఆయన ప్రత్యక్షతను పక్కనబెట్టినప్పుడు, వారి **యోచనలు నిరర్థకములని** ఆయనకు తెలియును. విద్యాభ్యాసము మరియు జిజ్ఞాస దేవుని దృష్టిలో దోషములని పౌలు సూచించలేదు. విశేషంగా, మనుష్యులు తర్కిస్తూ, తర్కిస్తూ, వారి హేతువాదము యొక్క చిట్టచివరి దశకు చేరుకొన్నప్పుడు, సాంకేతిక విజ్ఞానము విషయమైన పురోగమనములోను, విద్యుత్కణ సంబంధమైన మేధావిలోను తరిగిపోయినప్పుడు - అస్తిత్వము గూర్చిన మర్మము దాని సమాధాన మును, "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది. 1:1) అనే మాటల్లో మాత్రమే కనుగొంటుంది, మరి దేనిలోను కనుగొనజాలదని అతడు ఘోషించాడు.

**వచనము 21.** పౌలు చేసిన మందలింపులు అవాస్తవమైనవిగాని, కేవలము సిద్ధాంతపరమైనవిగాని కావు. దేవుడు కొందరిని వారి "కుయుక్తిలో" ఒక దొంగను

పట్టుకొన్నట్టు "పట్టుకొంటాడు" అనేది దాని అర్థం కాదు. కొరింథీ క్రైస్తవులను వారి కుయుక్తులలో పట్టుకొను ప్రక్రియలో ఆయన నిమగ్నమై యుండెను, ఏలయనగా వారు **మనుష్యుల యందు అతిశయించు** శోధనకు లోనయ్యారు. "దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది, ఆ ఆలయము మీరే" అని పౌలు వారికి జ్ఞాపకం చేశాడు (3:17). అపొస్తలుడు వ్యక్తిగతంగా మాటలాడాడు. కొరింథీయులు సంపాదించుకొనవలెనని నిరీక్షిస్తున్న ఏ జ్ఞానమైనను వారు క్రీస్తునందు ఏమై యుండవలెనని దేవుడు వారి నిమిత్తం చేసిన ఏర్పాటునకు సాటి కాదు. వారు విమోచింపబడినవారై, ఏర్పరచుకొనబడినవారు, దేవుని ప్రజలునై యున్నారు. దేవుని వరములకుగల సాటిలేని విలువను వారు గుర్తించగలుగునట్లు వారికి దృష్టికోణం మరియు వినయము అవసరమై యుండినవి. క్రైస్తవులు, దేవుని ఆలయమై యున్నందువలన **సమస్తము వారికి చెందినవే** అని వారు తెలుసుకొంటారని పౌలు చెప్పుతున్నాడు.

**వచనము 22. పౌలు గాని లేదా అపొల్లో గాని లేదా కేఫా గాని** కొరింథీ క్రైస్తవులకు పరిచర్య చేయుట వలన వారు దీవింపబడ్డారు. దాసులు, ఒక విధంగా చూస్తే, వారు పరిచారము చేసేవారికి చెందినవారై యుంటారు. అధునాతనమైన మరియు కుయుక్తితో కూడిన పాండిత్యము "శరీర సంబంధమైన మనుష్యుల" (3:1) యెదుట ఏదైన ఒక హోదా కల్పించ వచ్చు, కాని పరాధీన దాస్యము క్రీస్తు ఆత్మను స్వాయత్తం చేసుకొన్నవారికి అపరిమితంగా అత్యధిక విలువగలదై యున్నది. 1:12 మరియు 3:22లో ఈ ముగ్గురి గూర్చిన ప్రస్తావనలు పౌలు ఈ పత్రికలోని మొదటి మూడు అధ్యాయాల్లో చేసిన మందలింపులలో అధిక శాతమునకు ఆధారంగా ఉపయోగపడుతున్నాయి. కొరింథీయులు వారి ఉపదేశకుల ద్వారా మార్గదర్శకమును పొందారు, గనుక **సమస్తము** వారి సొంతమై యున్నవి. వారు ఏమి ఎరిగియుండిరో, వారు ఎవరై యుండిరో, వారు ఎవరికి సంబంధించినవారై యుండిరో, ఇవన్నియు వారికి ఉపదేశించినవారితో వారు ఏర్పరచుకొనిన సంబంధములలో నుండి ఎదిగి అభివృద్ధి చేందినవి. **అది లోకమైనను, జీవమైనను, మరణమైనను, ప్రస్తుతమందున్నవియైనను రాబోవునవైనను**, వారు సమస్తమును తన స్వాస్థ్యముగా సంపాదించుకొన్నారు.

1:12లో వలెనే 3:22లో కేఫా పేర్కొనబడుట, విస్మయమును కలుగజేస్తున్నది. పేతురు తానే స్వయంగా కొరింథు పట్టణంలో సమయం గడిపాడా? బహుశా గడిపియుండవచ్చు, కాని కొరింథులో సువార్త విత్తనమును నాటినది తానే అనియు, దానికి నీరు పోసినది అపొల్లో అనియు పౌలు పేర్కొనునప్పుడు, నీరు పోసింది పేతురు కాదే! కొరింథు క్రైస్తవులు అపొల్లోను వ్యక్తిగతంగా బాగుగా ఎరిగియుండిరి (అపొ. 18:24, 27; 1 కొరింథీ. 16:12), గనుక వారు కేఫాను కూడ వ్యక్తిగతంగా ఎరిగియుండిరో లేదో అనేది స్పష్టంగా తెలియడం లేదు. ఏదేమైనప్పటికిని, కొరింథు సంఘమును పీడించుచుండిన పక్షములతో కూడిన విభజనల విషయంలో పేతురు పేరు కూడ ఏదో ఒక విధంగా ఆమంత్రణము చేయబడియుంటే తప్ప, పౌలు పేతురు పేరును ఎందుకు పేర్కొన్నాడో వివరించడం కష్టమే. పేతురు పేరును ఆమంత్రణము చేయుటకుగాను అపొస్తలుని ఆమోదం అవసరములేకపోయి యుండవచ్చు.

కొరింథీ క్రైస్తవులు అంతకు మునుపు అంతియొకయకు వెళ్లినట్లుగానే (అపొ.

15:1), పౌలు కొరింథు పట్టణంలో లేనప్పుడు, యూదులై యుండిన విశ్వాసులు యెరూషలేము నుండి కొరింథు పట్టణమునకు వచ్చారనే తుది అభిప్రాయమునకు కొరింథీయులకు వ్రాయబడిన పత్రికల్లో సందర్భవశాత్తు చేయబడిన వ్యాఖ్యానములు తోడ్పడుచున్నవి. అన్యజనులైన విశ్వాసులు మోషే ధర్మశాస్త్రములోని మతపరమైన ఆచారములను పాటించాలని వారు సాధికారపూర్వకంగా అపేక్షించారు. అంతియొకయలోని ఉపదేశకులు, ఉపదేశించుటకు వారికిగల అధికారమును యాకోబు నుండి పొందిరని స్వాధికారంతో ప్రకటించుచుండినట్లే (గలతీ. 2:12), కొరింథు పట్టణంలో ఉండిన ఇదే విధమైన ఉపదేశకులు, పేతురు నుండి తమ అధికారమును పొందారని చెప్పుకొనుచున్నట్టు కనబడుతున్నది. యెరూషలేములోని పరిసయ్యుల పక్షమునకు చెందిన విశ్వాసుల వలెనే, వారు కూడ ధర్మశాస్త్రం విషయంలో అమితాసక్తిగలవారై యుండిరి (అపో. 15:5; 21:20 చూడుము). యూదయ నుండి వచ్చిన ఉపదేశకులు, "మేము కేఫా నుండి మా అధికారమును పొందియున్నామని" స్వాధికారంతో ప్రకటిస్తూ, గలతీయలోని సంఘాల్లోనికి అక్రమంగా ప్రవేశించినట్లే, కొరింథులో కూడ కొంచెం గందరగోళం సృష్టించి యుండవచ్చు. వాస్తవానికి, కేఫా వారిని ఎన్నడైనను ఆదరముతో ఆలింగనము చేసికొని యుండకపోవచ్చు. అసలు కారణమేమో తెలియదు, కాని ఏదో ఒక కారణం చేత యూదులైన క్రైస్తవ ఉపదేశకులను పౌలు తన మొదటి పత్రికలో సూటిగా ఎదుర్కొనలేదు; ఏదేమైనప్పటికిని, అతడు కొరింథీయులకు తన రెండవ పత్రికను వ్రాయుచుండిన తరుణంలో, విషయాలన్నిటిని ప్రస్తావించాడు (2 కొరింథీ. 3:13, 14). ఇటువంటి ఉపదేశకులు, వారిని పౌలు భరించాల్సి వుండిన అబద్ధ అపొస్తలులై యుండుట సంభవమే.

**వచనము 23.** వారు తమ్ముతాము, వారి జ్ఞానమును, మరియు వారి అపొస్తలిక ఉపదేశకులను సహితం వారిని రక్షించిన ప్రభువునకు అధీనం చేసుకొనునంత వరకు కొరింథీ విశ్వాసులలో ఐక్యత నెలకొనదు. "సమస్తమును మీవే" (3:22) అని అతడు వ్రాసినప్పుడు, సంఘ సభ్యులు తన మాటలను వ్యక్తిగతంగా అన్వయించుకోవాలని పౌలు ఆశించాడు. **మీరు క్రీస్తువారు** అని తదనంతరము వ్రాయబడిన సామాన్య వాస్తవముతో పోలిస్తే, పౌలు యెడల గాని లేదా ఏ ఉపదేశకుని యెడల గాని రాచభక్తి ప్రదర్శింపబడవలసిన అవసరమే లేదు. వారు ఏక ప్రజయై యుండిరి, ఏలయనగా వారు క్రీస్తుకు చెందినవారై యుండిరి. క్రీస్తునకు చెందియుండుట అనగా దేవునికి చెందియున్నామని అర్థం, ఎందుకనగా **క్రీస్తు దేవునివాడు.** కొరింథు పట్టణంలోని క్రైస్తవులు లోలోపలి రచ్చలను పక్కనబెట్టేసి, ఆకాశమండలములలో స్వత:స్సిద్ధంగా ఉన్న ఐక్యతను ఆలింగనము చేసుకొనవలెనని తండ్రి మరియు కుమారుని యొక్క ఏకత్వము కోరుచుండినది.

# అన్వయము

## శరీర సంబంధులైన మనుష్యుల వలె జీవించుట

## గూర్చిన అంతర్భావాలు (3:1-3)

అతడు కొరింథీ క్రైస్తవులను “శరీర సంబంధులైన మనుష్యులు” అని సంబోధించాల్సిన అవసరత ఉన్నదని పౌలు ఒప్పుకొన్నాడు. వారు “యింకను శరీర సంబంధులై” యున్నట్టు, వారి ప్రవర్తనయే ఆరోపించుచున్నదని చెప్పడానికి అతడు నిదర్శనమును వారి ముందుంచాడు. అల్పమైన అసూయల మూలాన వారిలో చీలికలేర్ప డుటకు వారు తావిచ్చుచుండిరి. కలహము వారి మధ్య నెలకొని యుండిన సహోదర ప్రేమను ఊపిరాడనీయకుండా పూర్తిగా కప్పివేయుచుండినది. పిల్లతనపు చేష్టలు వారి సమాధానాన్ని అపహరించుచుండింది.

శరీరానుసారంగా జీవించుటను, క్రైస్తవులు దొంగతనము చేయుట, మద్యం సేవించుట, మాదకద్రవ్యాలను ఉపయోగించుట, మరియు జారత్వము వంటి పాపములతో సమానంగా ఎంచుతుంటారు. ఇటువంటి ప్రవర్తన కచ్చితంగా యోగ్యమైనదవుతుంది, కాని “శరీర సంబంధులైన మనుష్యులు” అని పౌలు సంబోధించుచుండినవారు, సాపేక్షంగా అల్పమైనవని అనేకులు పరిగణించు పాపములను అభ్యసించుచుండిరి. స్వార్థపూరితమైన పోటీ, నిర్దయతో కూడిన వ్యాఖ్యానములు, మరియు ఆలోచనలేని గుసగుసల వంటి “అల్పమైనవి” అని చెప్పుకొనబడు పాపములే, క్రీస్తు శరీర (సంఘు) ఐక్యతకు స్వయం వినాశకరమైన ప్రవర్తన కంటె ఎక్కువ చెరుపు చేయగలవు. క్రైస్తవులు ప్రభువునకు తగినట్టుగా, “ప్రేమతో ఒకని నొకడు సహించుచు, . . . దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను, సాత్వికముతోను నడుచుకొనవలెనని” (ఎఫెసీ. 4:2) పౌలు వారిని విన్నవించుకొంటున్నాడు. “ఇప్పుడైతే మీరు కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీ నోట బూతులు అను వీటన్నిటిని విసర్జించుడి” అని కొలస్సీయులకు అతడు వ్రాస్తున్నాడు (కొలొస్స. 3:8).

## సంఘము మరియు సంఘ నాయకత్వము (3:4-9)

సంఘారాధనలకు క్రమము తప్పక హాజరగుచు, దేవాలయములో ఏర్పాటుచేయబడియుండు బెంచీలో లేదా కుర్చీలో కూర్చుండి సంవత్సరముల తరబడి ఒకే బోధకుని బోధలు వినేవారు ఆ బోధకునికి ఎరుక లేకుండానే వీరు తరుచుగా అతనితో తమ్ముగనుతాము గుర్తించుకొంటారని చేపట్టబడిన కొన్ని అధ్యయనములు వెల్లడిస్తున్నాయి. విశ్వాసులు తమ్మునుతాము గుర్తించుకొనే అస్తిత్వము బోధకుడు మాత్రమే కాదు. నేతృత్వము మరియు రాచభక్తి అనేక దిశలలో నుండి వచ్చును. ప్రజలు తరుచుగా స్థానిక క్రీడాకారుల జట్టులు, వారు జీవించుచుండు పట్టణములు లేదా రాష్ట్రములు, వారు ఎన్నుకొనిన ప్రభుత్వ ప్రతినిధుల పట్ల రాచభక్తిగలవారై యుంటారు.

కాబట్టి, సంఘంలో దేవుని వాక్యమును ప్రకటించువారి గూర్చి క్రైస్తవులు ఎంతో గొప్పగా చెప్పుకొనడం, ఆశ్చర్యమేమీ కలిగించనక్కర్లేదు.

ఏదేమైనప్పటికిని, వ్యక్తిగతమైన పొగడ్త, మెప్పు, లేదా స్వామిభక్తి మొ|| వాటి తీవ్ర స్థాయికి చేరుకొన్నప్పుడు అవి ఒక సమస్యగా మారవచ్చు. ఒకానొక సందర్భంలో (అపొ. 10:25, 26) పేతురు, మరొక సందర్భంలో పౌలు మరియు బర్నబా (అపొ. 14:14, 15), వారి బోధలు విన్నవారు వారిని పూజింపబోయిన విధానమును చూచి నిర్ఘాంత పోయారు. కొరింథులోని క్రైస్తవులు వారికి ఉపదేశించిన ఉపదేశకులను, వారు ప్రదర్శించిన వ్యక్తిగత పొగడ్తలు మరియు స్వామిభక్తిని ఆధారం చేసుకొని పక్షములు ఏర్పడునంత పైకి లేవనెత్తారు. ఇటువంటి పక్షములను పౌలుగాని, అపొల్లోగాని ఏమాత్రమును ప్రోత్సహించలేదు. స్థలమునుబట్టి అనగా, కొరింథు పట్టణంలో మొట్టమొదట క్రీస్తును ప్రకటించుటనుబట్టి, పౌలు సర్వోత్కృష్టమైనవాడై యున్నాడని పౌలును ఇష్టపడుచుండినవారు వాదించారు. అతనికి వాగ్ధాటి లేదని (2 కొరింథీ. 11:6), స్ఫూర్తితో కూడిన వ్యక్తిగత అభిరుచి లేదని (2 కొరింథీ. 10:10) గౌరవలోపం కలిగించుచుండినవారు పట్టుబట్టారు. మరొక ప్రక్క, అపొల్లో, విద్వాంసుడైయుండి, ప్రభావితం చేయగల వాగ్ధాటిగలవాడై యుండెను (అపొ. 18:24).

సంఘాల్లో, కొన్ని పర్యాయాలు, ఆ యా బోధకుల పట్ల ఆ యా సభ్యులు కలిగియుండు వ్యక్తిగత ఇష్టాయిష్టాల ఆధారంగా విభజనలు సృష్టించే శక్తులు అభివృద్ధి అవుతుంటాయి. ఇష్టాయిష్టాల మధ్య గల వ్యత్యాసములను, ఒక స్థాయిలో అర్థం చేసుకొనవచ్చు. క్రైస్తవులు అనేక విధానాల్లో వ్యక్తిగతంగా నేర్చుకొంటుంటారు గనుక సహజంగానే విభిన్న బోధనా శైలుల ద్వారా ప్రయోజనం పొందుతారు. సంఘంలో ఆ యా పక్షములు ఏర్పడితే తప్ప, దీని వలన నష్టమేమీ కలుగదు. క్రైస్తవ విశ్వాసమునకు క్రీస్తే కేంద్రమై యున్నాడని పౌలు కొరింథీయులకు వ్రాసిన ఉత్తరములో మనము జ్ఞాపకం చేయబడుతున్నాము. ఆయన యెడల ప్రదర్శింపబడు స్వామిభక్తి ఇతరమైన వాటన్నిటిని అధిమించుతుంది. క్రీస్తు శరీరము (సంఘము)లోని సమైక్యతను కాపాడు నిమిత్తం వ్యక్తిగత ఇష్టాయిష్టాలు పక్కనబెట్టబడాల్సిందే.

## సంఘము దేవుని ఆలయమై యున్నది (3:10-23)

నేటి ఆధునిక పాశ్చాత్య ప్రపంచం తీవ్రంగా వ్యక్తిస్వామ్యవాదములో మునిగిపోతున్నదని సామాజిక శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. సమాజపర మైన బాధ్యతలు వ్యక్తిగతంగా నిర్లక్ష్యం చేయబడటం సగటున దినదినం వేగవంతమవుతున్నది. సభ్యులను ఆకర్షించడానికి పౌర గుంపులు కష్టపడుతున్నాయి. ప్రభుత్వ ప్రజా సేవ పట్లగల ప్రజాదరణ తగ్గిపోతున్నది. సెల్ఫోన్ తెరలు, కంప్యూటర్లు, మరియు ఇతర విద్యుత్తుణ ఉపకరణ ములను చూడటంలో ప్రజలు ఇతోధికంగా ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. ఒక ప్రక్క "సామాజిక మాధ్యమములు" విస్తృతంగా వినియోగింపబడుట వలన ప్రజలు కలిసికట్టుగా సంఘటితమవుతుండగా, మరొక ప్రక్క ఇవే మాధ్యమములు ప్రజలను ఒకరి నుండి మరొకరిని వేరు చేస్తూ, ఒంటరితనాన్ని

సృష్టిస్తూ, మానవుల మధ్య నెలకొని ఉండాల్సిన పరస్పరమైన అన్యోన్య చర్యలను క్షీణింపజేయడమనేది వక్రోక్తిగా ఉన్నది.

యేసు క్రీస్తు సంఘం, విశ్వాస సంబంధమైన సమష్టి ఒప్పుకోలును మరియు నిర్దిష్టమైన జీవిత విధానం విషయమైన నిబద్ధతను పంచుకొను ప్రజా సమాజమును మించినదై యున్నది. సంఘము అయియున్న మిగిలిన విషయాలన్నిటితోపాటు, సంఘము ఒక సామాజిక జాలాకార వ్యవస్థయై యున్నది. దాని ఉనికి నిమిత్తము సమాజం కలుగజేసుకొనుటపై ఆధారపడు ఇతర వ్యవస్థల వలెనే, వ్యక్తి స్వామ్య వాదమును బట్టి ఒంటరితనము తలెత్తినప్పుడు సంఘం హానిపొందు తుంది. కాలానుగుణమైన స్ఫూర్తిని అనుకూలపర్చుకొనడం కొంత మేరకు సాధ్యమవుతుంది. ఉదా|| సువార్త ప్రకటన తరుచుగా ఒకరి వ్యక్తిగతమైన ఆకర్షణతో ఆరంభమవుతుంది: "నీవు రక్షింపబడ గోరుచున్నావా?" అని అడుగుచు, "నీవు చేయవలసిందెల్లా, పాపపుటొ ప్పుకోలు ప్రార్థన చేసి, యేసు క్రీస్తును నీ హృదయంలోనికి ఆహ్వా నించడమే" అని కొందరు సువార్తీకులు చెప్పుచుందురు. ఇటువంటి విన్నపము పేతురు, పౌలు, మరియు క్రొత్త నిబంధనలోని ఇతర గ్రంథకర్తల వినికిడికి వింతైన విషయంగా వుండేదే. పౌలు సంతల్లోను, వీధుల్లోను బోధించాడు. ప్రజలు మారుమనస్సు నొంది బాప్తిస్మము పొందవలెనని వారికి పిలుపునిచ్చాడు (గలతీ. 3:27 చూడుము). దేవుని కుమారుడైన క్రీస్తునందలి విశ్వాసమును బహిరంగముగా ఒప్పుకొని, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన తరువాత రక్షింపబడిన వారిని ప్రభువు సంఘములోనికి చేర్చునని అతడు చెప్పుచుండిన దానిని వినుచుండినవారికి సవివరంగా తెలియజెప్పాడు. క్రీస్తుతో కూడ జీవించడమంటే, సమాజంతో కూడ జీవిస్తున్నామని అర్థం; అనగా అది సంఘములోని జీవితమని అర్థం.

రక్షింపబడుట ఏకాంతమైన, యేసయ్యను హృదయం లోనికి ఆహ్వానించు వ్యక్తిగతమైన చర్యను మించినదై యున్నది. సువార్తకు లోబడుటతోపాటు, ఇది ప్రజల్లో ఒక భాగమైపోతున్నది - వారితో పంచుకొనడం, వారి నుండి ప్రోత్సాహమును పొందడం, వారి చేత సరిదిద్దబడటం జరుగుతున్నది. ప్రతి ఒక్క సభ్యుడు సంఘములోని ప్రజలతో కూడిన సామాజిక జాలాకార వ్యవస్థకు ఇచ్చుచుండును మరియు దాని నుండి పుచ్చుకొనుచుండును.

కొరింథు పట్టణంలోని సంఘం, పట్టణంలోని క్రైస్తవులు ఒకరికొకరు సభ్యులై యున్నారనే విషయాన్ని మర్చిపోవు స్థాయికి చేరుకొనునంతగా బాధననుభవించింది. సామూహికంగా, వారు దేవుని ప్రజలై యుండిరి, దేవుని ఆలయమై యుండిరి. దేవుడు తన ఆలయంలో నివసించాడు. ఒకడు క్రీస్తు చేత ఆయన శరీరమునకు (సంఘములోనికి) చేర్చబడనంత వరకు, క్రీస్తునందలి జీవితం సాధ్యం కాదు, వానిలో క్రీస్తు నివసించడం జరుగదని బోధించడానికి అపొస్తలుడు చాలినంత సాహసవంతుడై యుండెను. ఒక్కొక్క సభ్యుడు తోటి విశ్వాసుల పట్ల ప్రదర్శించు నిబద్ధత ఆధారంగా, సంఘం వర్ధిల్లుతుంది లేదా క్షయమవుతుంది.

నేను ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించుచుండిన రోజుల్లో, విజ్ఞాన శాస్త్రాలను నేనెక్కువగా ఇష్టపడుతుంటిని. గణితం, రసాయన శాస్త్రం, మరియు భౌతిక శాస్త్రంలో

ప్రతిపాదింపబడిన ప్రతి అభివృద్ధియైన పాఠ్యక్రమమును చదివాను. ఒకనాడు రసాయన శాస్త్ర పాఠమును బోధనచేయడానికి అతిథిగా వచ్చిన ఆచార్యుడు నేనెన్నటికిని మర్చిపోని ఒక ప్రయోగాన్ని ప్రదర్శించాడు. అతడు ఒక గాజుకుప్పెను తీసుకొన్నాడు. అది సామాన్యమైన గాజుకుప్పె అయియుండినట్లు కనబడింది. ఒక ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానము చేత ఆ గాజుకుప్పె గట్టిపరచబడిందని అతడు వివరించాడు. ఈ విషయాన్ని రుజువు చేయడానికి, దానినతడు ఒక సుత్తెగా ఉపయోగించాడు. తన చేతిని పైకెత్తుచూ, రెండు పలకలు తీసుకొని అవి ఒకదానితో మరొకటి అంటుకొని యుండునట్లు, వాటి గుండా ఒక పెద్ద మేకును దిగగొట్టాడు. ఆ తరువాత, ఆ గాజుకుప్పెను పైకెత్తాడు, ఒక లోహపు పేడును తీసుకొని, ఆ గాజుకుప్పె లోనికి వేశాడు. వెంటనే ఆ గాజుకుప్పె వెయ్యి (అనేక) ముక్కలుగా గదంతా చెల్లాచెదురయ్యింది. ఆ ఆచార్యుడు చీపురు తీసుకొన్నాడు, ముక్కలన్నిటినీ ఊడ్చి ఒక్క చోట పోగేశాడు. గాజు పాత్రలు తయారుచేయబడునప్పుడు, గాలిని ఊదుతూ అనుకున్న ఆకారానికి వచ్చిన తరువాత, అవి సాంకేతికమైన విధానంలో చల్లబరచబడనట్లయితే, వెలుపలి భాగంలో అవి అత్యధికంగా గట్టిపై యుండవచ్చు కాని లోపల అత్యంత సులభంగా పగిలే లక్షణముగలదై యుంటుందని దాని ద్వారా మేము నేర్చుకొన్నాము.

ఈ ప్రయోగం నా మనసు లోనికి ఎన్నోసార్లు వచ్చింది. సత్యమును బోధించుటలో సుస్థిరమైనవై యుండి, వెలుపటి ఒత్తిడులను కచ్చితంగా తట్టుకొంటుందన్నట్టు కనబడినప్పటికిని, లోలోపల ముక్కచెక్కలైన సంఘాలను నేను చూశాను. వెలుపటి దుష్ట శక్తులను ఎదుర్కొనునప్పుడు సంఘం ఆ సుత్తె అంత బలమైనదై, గట్టిదై యుండవచ్చు, అట్లయినప్పటికిని లోలోపలి దాడులకు దుర్బలమైనదై యుండగలదు. కొరింథు పట్టణంలోని సంఘం పౌలు కళ్లెదుటే చీలికలవుతుండింది - వారు క్రీస్తు సిద్ధాంతములను విడిచిపెట్టి నందువలన చీలికలేర్పడలేదు, కాని స్వార్థము, గర్వము, మరియు అసూయ అనే "పేడులు" వారి సహవాసమును లోలోపలి నుండే ముక్కచెక్కలు చేయుచుండినవి.

---

సూచనలు

[1]J. A. Motyer, "Flesh," in *Evangelical Dictionary of Theology*, 2nd ed., ed. Walter A. Elwell (Grand Rapids, Mich.: Baker Academic, 2001), 455. [2]19వ శతాబ్దం మధ్య కాలంలో, ప్రభావశాలియైన సాధికారపూర్వక సిద్ధాంతం జర్మనీ దేశంలో F. C. Baur నుండి పుట్టుకొచ్చింది. ఇది ఆనాడు ప్రతి చోట నెలకొని యుండిన ఆది సంఘమునకు ఇబ్బందులు కలుగజేస్తూ, ప్రత్యర్థులుగా పోటీపడుచుండిన పక్షాల గూర్చి కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక సాక్ష్యమిచ్చుచున్నదని చేయుచుండిన స్వాధికార ప్రకటనలో దాని ప్రారంభక ప్రయోగ స్థానాన్ని కనుగొన్నది. ఈ సిద్ధాంతం ప్రకారం, క్రైస్తవ్యమును గూర్చి యూదులకుండిన సంకుచితమైన అవగాహనను పేతురు సమర్థించాడు, అయితే పౌలు సార్వత్రికమైనదై యుండుటకు ఆస్కారముగల సువార్త నిమిత్తము పోరాడాడు. ఈ ఇరువురు అపొస్తలుల నడుమ ఏర్పడిన అభిప్రాయభేదాలను సామరస్యంగా సరిచేయడానికి అపొస్తలుల కార్యముల పుస్తకం వ్రాయబడిందని దీఃబటీ ధ్రువీకరించాడు. సిద్ధాంతం, సవరింపబడిన దాని రూపంలో,

ప్రభావశాలియై యుండుట యింకా కొనసాగుచునే యున్నది. ఇది, W. Ward Gasque, *A History of the Interpretation of the Acts of the Apostles* (Peabody, Mass.: Hendrickson Publishers, 1989), 27–30లో చర్చింపబడింది. [3]1 యోహాను 1:1ని పోల్చి చూడుము, క్రీస్తును గూర్చిన ప్రస్తావనలో ఇచ్చట సంబంధ బోధకమైన నపుంసక సర్వనామము కనబడుతున్నది: "ఆది నుండి ఏది యుండెనో." గనుక, "ఆది నుండి ఎవరు ఉండిరో" అని చదువుకోవాలని మనము ఆశింపవచ్చు. [4]Gordon D. Fee, *The First Epistle to the Corinthians*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 128. [5]యేసు వడ్లవాని కుమారుడని τέκτων (*tektōn*, "a craftsman"; మత్తయి 13:55). నజరేతు ప్రజలు అన్నారు. నేర్పరియైన శిల్పకారి అనే పదము సామాన్యంగా "వడ్లవాడు" అని అనువదింపబడింది. యేసు వడ్లవాడై యుండవచ్చు, కాని ఈ పదము జాతివాచక పదమై యున్నది. ఈ పదబంధము తాపీపనివానికి (ర్శీఅవ ఎaరశీఅ) కూడ అన్వయింపబడి యుండవచ్చు. [6]Joseph Jacobs, coll., "The Three Little Pigs," in *English Fairy Tales* (London: David Nutt, 1890), 68–72. [7]James D. G. Dunn*, The Theology of Paul the Apostle* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 491. [8]Richard B. Hays, *The Moral Vision of the New Testament: Community, Cross, New Creation* (San Francisco: Harper-SanFrancisco, 1996), 32. [9]Lucian *Passing of Peregrinus* 11–13.